
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 27, సెప్టెంబర్ 2025 16 పేజీలు






# స్థానిక ఎన్నికల జీఓ జారీ

రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో

ఉత్కంఠతకు తెరదించిన ప్రభుత్వం

కొలిక్కి వచ్చిన జడ్పీ రిజర్వేషన్లు

నల్గొండ ఎస్టీ, సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి బీసీల కు రిజర్వ్ కానున్న జిల్లా పరిషత్ చైర్మన్లు..?

రిజర్వేషన్ల ప్రకటనపై అంత గోప్యం

ఆశావాహుల్లో టెన్షన్.. టెన్షన్

నేడు విడుదల కానున్న ఎన్నికల నోటిఫికేషన్

**భువనగిరి ,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవోను విడుదల చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూశుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వంసన్నద్ధమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట ,యాదాద్రి భువనగిరి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్

2 లో..



# యాదాద్రి జిల్లా కాంగ్రెస్‌లో.. కలకలం

2వ పేజీలో..

**ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై సొంత పార్టీ ఎమ్మెల్యే మందుల సామెల్ సంచలన వ్యాఖ్యలు**

భువనగిరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసే కుట్ర చేస్తున్నాడని,మీ బంధుత్వం కోసంకాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆరోపించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని న్యూ వివేరా హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే పై సంచలనం వ్యాఖ్యలు చేశారు.మదర్ డైరీ ఎన్నికల్లో



2వ పేజీలో..

# రహదారుల నిర్మాణంలో.. రాజీ లేదు

**మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

17 కోట్లతో రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాప

నాణ్యత రోడ్లు నిర్మించాలి మండల నాయకుల తీరుపై మంత్రి అసహనం



# చెమటోడ్చినా.. చెల్లించలేదు

పెద్ద మొత్తంలో ఉపాధి హామీ పైకం బకాయి పడడంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. మండుటెండల్లో చెమటోడ్చి పనులు చేయగా వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని వారు అంటున్నారు. ఇంతకాలం ఎప్పుడు వేతనాలు పెండింగ్ పడలేదని పేర్కొన్నారు. సెప్టెంబర్ మాసం పూర్తి కావస్తున్నప్పటికీ మే నుండి జులై నెల వరకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అంటున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది.

2 లో..

అందని మూడు మాసాల వేతనాలు

ఆందోళనలు చేసినా కొరవడిన స్పందన

దసరా లోపైనా వేతనాలు చెల్లించాలని డిమాండ్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా నివారించేందుకు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను 2005 లో అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. వేసవికాలంలో కూలీలకు పనులు అంతగా ఉండవు. వ్యవసాయ పనులు కూడా పూర్తవుతాయి. పనులు దొరకక ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం వలస వెళ్లేవారు. ఈ నేపథ్యంలో వలసల నివారణకు గాను అప్పటి కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామాల్లో చేపట్టే పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో ఉపాధి పనులు ప్రారంభిస్తారు. జూలై నెలాఖరి వరకు పనులు కొనసాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మూడు మాసాల వేతనాలు కూలీలకు అందక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మే మాసంలో రోహిణి కార్తె లో కూడా ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి పనులు చేపట్టామని కూలీలు అంటున్నారు. పనుల వద్ద సౌకర్యాలను కల్పించకపోయినప్పటికీ తామే సొంతంగా సౌకర్యాలను కల్పించుకొని పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ వేతనాలను చెల్లించకుండా బకాయి

## ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు

పెట్టటం ఎంత మేరకు సమంజసమంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో ఉపాధి కూలీలు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు కొత్త గ్రామ పంచాయతీలను

## చెమటోడ్చినా చెల్లించలేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

కలుపుకొని 486 ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు కొత్త గ్రామ పంచాయతీలను కలుపుకొని 868 ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు కొత్త గ్రామపంచాయతీలను కలుపుకొని 428 ఉన్నాయి. అర్హులందరికీ జాబ్ కార్డులు అందజేశారు. సూర్యాపేట జిల్లాలో 3,80,305 మంది కూలీలు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 5,04,404 మంది కూలీలు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,76,798 మంది కూలీలు ఉన్నారు. వీరంతా విజయవంతంగా అతంటికేషన్ అయినవారు. అధికారుల లెక్కల ప్రకారం వీరికి మూడు మాసాల వేతనాలు రావాల్సి ఉంది. సంబంధిత అధికారులను కూలీలు అడుగుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ వేతనాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్నప్పటికీ అధికారుల నుండి స్పష్టత రావడం లేదు. ప్రభుత్వము నుండి మంజూరు అయితేనే చెల్లిస్తామని అధికారులు సమాధానం ఇస్తుండడంతో కూలీలకు ఏమీ పాలు పోని పరిస్థితి నెలకొంది. దసరా పండుగ లో పైన వేతనాలు వస్తే బాగుంటుందని ఆశతో ఉన్నారు. దసరా పండుగ ఖర్చులకు పనికొస్తాయని భావిస్తున్నారు. కానీ వేతనాలు మంజూరు చేస్తారా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. ప్రతి గ్రామంలో పనులన్నీ పూర్తి చేశారు. జూలై మాసంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు గుంటలు తీశారు. మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు. మొక్కలకు నీరు పోసే బాధ్యతను కూడా తీసుకున్నారు. జూలై నెల చివరి వరకు ఉపాధి పనుల్లో నిమగ్నమయ్యారు. వేతనాలు చెల్లించాలని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ల కార్యాలయాల ముందు ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా వినతి పత్రాలు సమర్పించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో మరోసారి ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 27 కోట్ల పైచిలుకు వేతనాలు బకాయి పడ్డాయి. మిగిలిన జిల్లాలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో వెంటనే వేతనాలను చెల్లించాలని లేనిపక్షంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే వేతనాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందని కూలీలు భయాందోళన చెందుతున్నారు. తమ పిల్లలకు చదువుకు సంబంధించి ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం నాయకులు పలు సందర్భాల్లో ఆరోపించారు.

పనులు చేసే చోట సౌకర్యాలు కల్పించకపోగా పథకాన్ని నిర్వీర్యం చేయాలనుకోవడం సరైనది కాదంటున్నారు. రోజు కూలికి వెళ్లి పదోపరక సంపాదించుకునే కూలీలకు వేతనాలు బకాయి పడడంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారింది. అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలను చెల్లించాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల ఆగస్టు నెల వేతనాలు ఇంతవరకు చెల్లించలేదు. సెప్టెంబర్ మాసం పూర్తికా వస్తున్నప్పటికీ వేతనాలు రాకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. నెలవారీగా వేతనాలు వస్తేనే కుటుంబాలు గడవడం ఇబ్బందిగా ఉన్న తరుణంలో ఆగస్టు మాసం వేతనాలు చెల్లించకపోవడంతో ఉపాధి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ పథక లక్ష్యాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న తమకు నెలవారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.



## జిల్లాలో పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ప్రతినిధి ప్రభాతవార్త సెప్టెంబరు 26 :**



నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో కోరారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికలపై స్టేజి 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎన్నికలలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికలలో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల తప్పులు జరగకుండా ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ను, ఇతర నియమ, నిబంధనలను పూర్తిగా చదవడమే కాకుండా, ముఖ్యమైన అంశాలను మార్క్ చేసుకోవాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో రీపోల్ అన్నది లేకుండా చూడాలని ,అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. విధుల నిర్వహణలో అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు .ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఏ, డి ఏ లు సైతం చెల్లించడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఉన్నారు.

## రహదారుల నిర్మాణంలో.. రాజీ లేదు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గరిడేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 17 కోట్లతో నిర్మిస్తున్న రహదారుల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో కొత్తగా రహదారులు నిర్మించేందుకు గరిడేపల్లి మండలానికి 17 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రహదారులు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రోడ్డు నిర్మాణం జరిగే సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కోరారు. ఈ రహదారులన్నీ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. సరైన రహదారుల నిర్మాణం ఉన్న ప్రాంతంలో నే అభివృద్ధి అధికంగా జరుగుతుందని తెలిపారు. మండలంలోని గానుగ బండ నుంచి పర్ రెడ్డి గూడెం గ్రామం వరకు కోటి 40 లక్షలతో రెండు కిలోమీటర్లు, గానుగ బండ నుంచి మఠంపల్లి మండలంలోని హనుమంతుల గూడెం వరకు 3.5 కోట్లతో కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి చెవ్వారిగూడెం మీదుగా నేరేడుచర్ల మండలం దర్శించర్ల వరకు 3.5 కోట్లతోతో 4.6 కిలో మీటర్లు, కల్మలచెరువు నుంచి గానుగ బండ వరకు 2.8 కోట్లతో 4 కిలోమీటర్లు, కల్మల చెరువు నుంచి పాలకీడు మండలంలోని సబ్ స్టేషన్ వరకు 4.2 కోట్లతో 6 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి బత్తల పాలెం వరకు 3.5 కోట్లతో 5 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి సోమల తండా వరకు 84 లక్షలతో 1.2 కిలో మీటర్ల దూరం తో రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం గానుగ బండలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఆయన బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

**మండల నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి :**

గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మంత్రి ఉత్తమ్ అసహనం వ్యక్తం చేయడమే కాకుండా ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గానుగ బండ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించేందుకు కనీసం మైక్ సక్రమంగా ఏర్పాటు చేయలేకపోవడం పట్ల ఆయన సభ ప్రాంగణంలోనే అసహనాన్ని వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న పనులను ప్రజలకు వివరించకుంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తమ పర్యటనకు వచ్చినప్పుడు తనతోపాటు నాయకులు ఉండేందుకు, కనిపించేందుకు చూపిస్తున్న శ్రద్ధ గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చూపించడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అక్కడ నుంచి కల్మలచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడ మాట్లాడుతూ కూడా గానుగ బండలో చేసిన అభివృద్ధి పనులపై వివరిద్దామంటే మైక్ సరిగ్గా పనిచేయలేదని ఇక్కడైనా పనిచేస్తుందా లేదా అని ఆయన ఆనడం గమనార్హం. మరోసారి ఇలా జరగకుండా మండల పార్టీ బాధ్యులు చూసుకోవాలని ఆయన చురకలు అంటించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటయ్య, తహసిల్దార్ బండ కవిత, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, మూలగుండ్ల సీతారాం రెడ్డి, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చామకూరి రజిత, పెండెం ముత్యాల గౌడ్, గుండు రామాంజిగౌడ్, పరమేష్ తో పాటు పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల జీవో జారీ

**(మొదటి పేజీ తరువాయి..)**

పదవులు బీసీ కేటగిరీలకు ,నల్గొండ జిల్లా ఎస్టీకేటగిరికి రిజర్వేషన్లు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే శనివారం ఉదయం 11గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థఎన్నికల నిర్వహణపై కీలనిర్వహించనుంది. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిరామకృష్ణారావు, డీజీపీ జితేందర్, అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలతో సహ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈక్రమంలో బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో ఇకఎన్నికల నగారా మోగడమే ఆలస్యమని తెలుస్తోంది.మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థలఎన్నికల సన్నద్ధత ప్రణాళికను ఇప్పటికే పంచాయతీరాజ్‌శాఖ విడుదల చేసింది. రాష్ట్రంలో 12,760పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అనంతరంపరోక్షంగా 565 మండల పరిషత్లు, 31 జిల్లాపరిషత్లకు చైర్ పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తామనిపేర్కొంది. అదే ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా పరిధిలో 73 మండలాల్లోని 17 30గ్రామపంచాయతీల్లో, 722 ఎంపీటీ స్థానాల్లో,17500 వార్డు స్థానాలకు 2019లో ఎన్నికలు జరిగేతే ,త్వరలో జరగనున్న ఎన్నికల్లో 73 పరిధిలోని మండాలాల 1782 గ్రామపంచాయతీల్లో, 15,586 వార్డు స్థానాల్లోఎన్నికలు జరగనున్నాయి .ఇందులో నల్గొండజిల్లాలో 869 గ్రామపంచాయతీల్లో, 74 94వార్డు స్థానాలకు, సూర్యాపేట జిల్లాలో 486గ్రామపంచాయతీల్లో, 4388 వార్డు స్థానాల్లో,యాదాద్రి భువనగిరి జిల్లాలో 427గ్రామపంచాయతీల్లో, 3704 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిపై నేటి సాయంత్రం లోపు రిజర్వేషన్ల ప్రకటన వెలువడే అవకాశాలు సైతం లేకపోలేదునేటి సాయంత్రం కల్లా రిజర్వేషన్ల ఖరారు!నేటి సాయంత్రానికి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మరోవైపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైకసరత్తు దాదాపు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లాపంచాయతీ అధికారులతో సంప్రదింపులు చేస్తోంది.ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచివెకోప్సుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారుచేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఉన్నతాధికారులకు పంపారు. ఇక క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనేసూచన కూడా ఉన్నతాధికారాల నుంచి సమాచారం వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది

## యాదాద్రి జిల్లా కాంగ్రెస్‌లో కలకలం

**(మొదటి పేజీ తరువాయి..)**

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలని,ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మందుల సామెల్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఓడితే నాయకులు, కార్యకర్తలు మీకు సరైన బుద్ధి చెపుతారని, బీర్ల ఐలయ్య తక్షణమే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన ఈ సమయంలో పార్టీని బలహీనపరచే ప్రయత్నాలు చేయడం సరికాదని మండిపడ్డారు.పార్టీకి నిబద్ధతతో పని చేయాలి గానీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని బొందపెట్టే పనులు చేయడం తగదని స్పష్టం చేశారు.మదర్ డైరీ ఎన్నికల్లో ఆలేరు పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారని సామెల్ ఆరోపించారు. పార్టీ ఓడితే నాయకులు, కార్యకర్తలు బీర్ల ఐలయ్యకు సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఐలమ్మ పోరాటం స్ఫూర్తిగా తీసుకోవాలి

పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణ



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆమె ఆశయసాధనకు ముందుకుసాగాలని గుండ్రాంపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని చూపిందన్నారు. ప్రపంచానికి తెలంగాణ తెగువను, పోరాట పటిమను పరిచయం చేసిన చాకలి ఐలమ్మను ఈ సందర్భంగా స్మరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బండ కిష్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, మాజీ వార్డు సభ్యుడు బొడిగె బాలరాజు గౌడ్, నాయకులు బండ అంజయ్య, చెరుకు స్వామి, దుబ్బ కుమారస్వామి, రత్నం నర్సింహా, బొడిగె ప్రభాకర్, బొబ్బల చంద్రారెడ్డి, కొయగూర వెంకటేష్, బిల్ కలెక్టర్ మేడి సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు.

దేవరకొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్ లో ఈనెల 21నుండి25 వరకు జరిగిన సిపిఐ 25వ,జాతీయ మహాసభలలో నూతనంగా జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి,పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు వల్లమల్ల ఆంజనేయులు,సిపిఐ పడమటిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మాజీ సర్పంచ్ లు కిన్నెర యాదయ్య, కడారి రాములు, మాజీ ఉప సర్పంచ్ కాటం గోవర్ధన్ తదితరులున్నారు.

## మహాలక్ష్మీ అలంకరణలో లక్ష్మీదేవమ్మ, మారెమ్మ అమ్మవార్లు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీ దేవమ్మ, మారెమ్మ అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఐదోరోజైన శుక్రవారం



లక్ష్మీదేవమ్మ, మారెమ్మ అమ్మవార్లు మహాలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు రాగిచెడు జయంత్ కుమార్ శర్మ, దేవాలయ గణం సవడం రామలింగయ్యలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవార్లకు కుంకుమార్చన చేసి, అమ్మవార్ల అనుగ్రహం కోసం ప్రార్ధనలు చేశారు. మహిళా భక్తులకు కుంకుమార్చన విశేషాన్ని అర్చకుడు వివరించారు. అనంతరం భక్తులకు అమ్మవార్ల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, నాయకులు, గ్రామస్తులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ..

చింతపల్లి సెప్టెంబర్ 26 ప్రభాత వార్త:



మండల పరిధిలోని ఘడియ గౌరారం గ్రామంలో శివ మాచి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి, భూమి కొసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం, పొరాడానా ధైర్యశాలి ఆని మహిళా మూర్తి ఎందరికో ఆదర్శం అని ఆమె పోరాటం మరువలేమన్నారు. దొరలకు ఎదురు తిరిగిన వీరనారి అని కొనియాడారు. రజకులు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు అమలు చేస్తామని, ధోబిగట్లు నిర్మిస్తామని జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో మునుగొడు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఉజ్జిని యాదిగిరి రావు,శివ మాచి రజక సహకార సంఘం అధ్యక్షుడు పగిళ్ల సాగర్..మాజి సర్పంచ్ ఉజ్జుని నరేంద్ర రావు .మాజి ఎంపిటిసి కంబాలపల్లి గిరి,గుండెబోయిన శ్రీశైలం,గుణమెని కొండలు, ఆదిరాల కృష్ణయ్య, నాగమల్ల గిరి , శ్రీహరి, అంజల్ రావు , మురళీధర్ చారి , తదితరులు పాల్గొన్నారు....

## గుండు బలరాం మృతికి మాజీ జెడ్పిటిసి మాద యాదిగిరి సంతాపం

కట్టంగూర్, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త,

కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన గుండు బలరాంగౌడ్



అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శుక్రవారం కట్టంగూర్ మాజీ జడ్పిటిసి మాద యాదగిరి సందర్శించి గుండు బలరాం మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, బుచ్చాల వెంకన్న గౌడ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పోగుల చంద్రయ్య గౌడ్, మర్రి రాజరత్నం, సాయి మణికంఠ దేవాలయం చైర్మన్ గాదగోని వెంకన్న గౌడ్, సోమగాని రామకృష్ణ గౌడ్, గుండు పరమేష్ గౌడ్, గోశిక అంజన్ కుమార్, కోమటి దశరథ, చిక్కుల లింగయ్య, ఐతగోని సైదులు గౌడ్, అంతటి రామకృష్ణ గౌడ్, మద్దెల గణేష్ పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**కట్టంగూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపారాణి, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఏపీఓ కడియం రామ్మోహన్ రావు, సీనియర్ అసిస్టెంట్, టైపిస్టు వాణి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో.... మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, సిబ్బంది చిత్తలూరు జానకి రాములు, కాపు గంటి శ్రీనివాస్, కానుగు వెంకన్న, ఎరుకల సత్తయ్య, రెడ్డిపల్లి సైదమ్మ, ఎలగందుల బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## మెంటల్ రాజేశ్ కు జీవిత ఖైదు

స్నేహితులతో కలిసి దాడులు, హత్యలు ..
తమ్ముడన్నాడనే కోపోద్రిక్తుడై దారుణ హత్య ..
ఈ కేసులో యావజ్జీవ శిక్ష విధించిన న్యాయమూర్తి ..
మొత్తం 18 కేసుల్లో నిందితుడు, నేరస్థుడు

**నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 26 :** ఓ యువకుడిపై కత్తితో దాడిచేసి హత్య చేసిన కేసులో ఇద్దరి పాత నేరస్థులకు జీవితఖైదు విధిస్తూ నల్లగొండ ఫ్యామిలీ కోర్టు అదనపు3వ జడ్జి డి.దుర్గా ప్రసాద్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు శ్రీనిగర్ కాలనీలో అనుములు రమేష్ అనే వ్యక్తి నివసించే వాడు. ఇతడికి వంశీ కృష్ణ అనే కుమారుడు ఉన్నాడు. ఏప్రిల్ 25, 2014న ఇతడి స్నేహితులైన ఉజ్వల్, శరత్, వంశీ, శ్రీకాంత్ లు గ్రీన్స్ హిల్స్ కాలనీలో పార్టీ చేసుకుంటున్నారు. అదే సమయంలో నలపురాజు రాజేష్, పెరిక సాయితేజలు (టిల్లు) అక్కడి వెళ్లారు. మాటామాటా పెరగడంతో వంశీకృష్ణను తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు తండ్రి ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు దర్యాప్తు చేసి, కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కోర్టులో వాయిదాలపై నడుస్తున్న కేసు, శుక్రవారం ఫైనల్ కు వచ్చింది. కేసు పూర్వాపరాలను జడ్జి దుర్గాప్రసాద్ పరిశీలించి రాజేష్ ను, శ్రవణ్ కుమార్ (టిల్లును) సెక్షన్ 302 ఆర్/డబ్లూ 34 ఐపీసీ కింద దోషులుగా నిర్ధారించి, యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్ప వెల్లడించారు. కోర్టులో సాక్షాదారాలను నిరూపించి నిందితునికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## బాలికపై అత్యాచారం, ఆత్మహత్య కారణమైన నిందితుడికి రెండు జీవిత ఖైదు శిక్షలు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో ఆమె ఆత్మహత్యకు కారణమైన కట్టెల సైదులుకు రెండు జీవిత ఖైదు శిక్షలతో పాటు రూ.65వేలు జరిమానా విధిస్తూ నల్గొండ జిల్లా పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన నిందితుడు కట్టెల సైదులు తనకు చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో మరదలు వరసయ్యే పదో తరగతి చదువుతున్న ఓమైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన మైనర్ బాలిక ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై చిట్యాల పోలీస్ స్టేషన్ లో 2019 జూన్ 13న ఫిర్యాదు చేశారు. దీంతో సైదులుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పోక్సో చట్టం కేసు నమోదు చేసి అప్పటి సీఐలు నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఎస్ఐ రాములు దర్యాప్తు చేపట్టి పోక్సో న్యాయస్థానంలో నేరారోపణ పత్రాలను దాఖలు చేశారు. ఈ కేసు ఆరేళ్లకు పైగా నల్గొండ పోక్సో కోర్టులో విచారణ కొనసాగింది. శుక్రవారం కట్టెల సైదులుపై నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితుడికి రెండు జీవిత ఖైదు శిక్షలతో పాటు రూ. 65వేల జరిమానా విధించింది. నేరం చేస్తే ఎవరైన చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించింది. అప్పటి దర్యాప్తు అధికారులు నాటి సీఐలు నరేందర్, శంకర్ రెడ్డి, ఎస్ఐ రాములు, ప్రాసిక్యూషన్ కు సహకరించిన నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి, నార్కట్ పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్, సీడీవో యాదయ్య, భరోసా కేంద్రం లీగల్ అధికారిని కె. కల్పన, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ శుక్రవారం అభినందించారు.

## అధ్యాపకులు తల్లిదండ్రులు విద్యార్థులకు మధ్య వారధిగా ఉండాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 26**



అధ్యాపకులు తల్లిదండ్రులకు విద్యార్థులకు మధ్య వారదులుగా ఉంది విద్యాపరమైన అదేవిధంగా వ్యక్తిత్వ పరంగా కూడా తగిన సూచనలు సలహాలు ముగ్గురు అనుసంధానం చేసుకుంటూ విద్యార్థులను తీర్చిదిద్దాలి అని ఇంటర్ బోర్డు అధికారులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నార్కట్ పల్లిలో తల్లి దండ్రుల అధ్యాపకుల సమావేశం ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఇంటర్ బోర్డ్ అధికారి డిప్యూటి సెక్రెటరీ భీమ్ సింగ్, ప్రిన్సిపాల్ బాలాజి, అధ్యాపకులు బొగ మమత, మహేష్, నడింపల్లి వెంకటేశ్వర్లు, వీరమల్ల వెంకటేశ్, మండల అంజిబాబు, వీరమల్ల తేజస్విని, నడింపల్లి సంతోషి రాణి, అస్మా తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల అభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల ఆదేశం మేరకు శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆయా కళాశాలల ప్రధాన ఆచార్యుల అధ్యక్షతన సమావేశాలు నిర్వహించగా తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు.విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని, ముఖ గుర్తింపు పొందాలన్నారు. 75శాతం హాజరు ఉండాలని ఇంటర్‌బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేసినందున క్రమంతప్పకుండా కళాశాలలకు విద్యార్థులు హాజరు కావాలన్నారు.అంతేకాకుండా ప్రత్యేక తరగతులను నిర్వహించడంతోపాటు ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వజూనియర్ కాలేజీల్లో ప్రధాన ఆచార్యులు, లెక్చరర్లు తల్లిదండ్రులు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు.ప్రభుత్వ కాలేజీల్లో కూడా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ



కాలేజీల్లో ఉన్నత అర్హతలు కలిగిన లెక్చరర్లు పనిచేస్తున్నందున వారు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే విధంగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపేలా చూడాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కాలేజీల్లో గ్రంథాలయ సౌకర్యము ఉన్నందున ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.క్రీడాసామాగ్రి కూడా అందుబాటులో ఉన్న నేపథ్యంలో ప్రతిరోజు క్రీడలు ఆడి క్రీడానైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలుసూచనలు చేశారు.జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులతో పాటు ప్రధాన ఆచార్యులు,లెక్చరర్లు ఈసమావేశాల్లో పాల్గొన్నారు .

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**కోదాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి లు అన్నారు.శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై గల ఆమె విగ్రహానికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లుట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పారా సీతయ్య,సత్తి బాబు,ఎర్నేని బాబు,రజక సంఘం నాయకులు మరియు అన్ని పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఐలమ్మ చూపిన తెగువ మహిళ లోకానికి మేలుకొలుపు అన్నారు.నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చూపిన బాటలో నడవాలి అన్నారు. రజకుల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు నూనె సులోచన,పాలూరి సత్యనారాయణ, చింతాబాబు మాదిగ,సట్టు నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య, సట్టు ఎల్లయ్య, కోటయ్య,స్వామి,ఊల్లెందుల లింగయ్య,భూమా శ్రీను,నాగేందర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

**నడిగూడెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పలు శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు.తాసిల్దార్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వానాకాలం వరి ధాన్యం చేతికి వచ్చే సమయం ఆసన్నమైనందున ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు.మండలంలో నాలుగు కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఆధ్వర్యంలో మరో కేంద్రాన్ని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులంతా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వము ముందస్తుగానే ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించడంతో అధికారులంతా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంలో నిమగ్నమయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్,మండల వ్యవసాయశాఖ అధికారి దేవప్రసాద్,ఐకెపి ఏపిఎం దుర్గాప్రసాద్,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో కుంకుమ పూజలు

**నడిగూడెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం గ్రామంలో హరిహర క్షేత్రంలో శుక్రవారం కుంకుమ పూజలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అమ్మవారి ఆశీస్సులతో ఆరోగ్యంగా,సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని పూజిస్తూ కుంకుమ సమర్పించారు.భక్తులతో ఆలయము కలకలలాడింది.ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను చేపట్టారు.సిరిపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కూడా కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు చక్రధరాచార్యులు పూజా కార్యక్రమాలను చేపట్టారు.అదేవిధంగా మండలంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.గ్రామాల్లో చేపట్టిన పూజల్లో పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు.అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## తాడ్వాయిలో కనకదుర్గమ్మ జాతర

**మునగాల ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో కనకదుర్గమ్మ జాతర కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ట్రాక్టర్ల పై ప్రభలు ఏర్పాటు చేసి పురవీధుల గుండా తిప్పుతూ పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ జాతర వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం గ్రామస్తులు వనభోజనాలకి వెళ్లి పొలాల వద్ద సందడి వాతావరణం గడపడం జరిగింది.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

బకాయి పడ్డ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలను చెల్లించాలని మల్టీపర్పస్ వర్కర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా అధికారులకు సమస్యలు పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు. మూడు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు.చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో మూడు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. 51 జీవోను సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు విలువైన సేవలు అందిస్తున్నందున సర్వీసును క్రమబద్ధీకరించాలన్నారు.ఎంతోకాలంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.




## మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**మునగాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



మహాలక్ష్మి అవతారంలో ఐదో రోజు భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేశారు.భక్తుల కొంగు బంగారంగా నెలకొల్పిన కనకదుర్గమ్మ అమ్మవారికి ఐదు రోజులపాటు నియమ నిష్టలతో పూజలు చేపట్టడంతో పాటు కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పలు గ్రామాల్లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.తొమ్మిది రోజులపాటు వివిధరూపాలతో దర్శనమిస్తున్న అమ్మవారికి ప్రత్యేక శ్రద్ధతో పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## వాయిల సింగారంలో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవం

**అనంతగిరి,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త:**



మండలం పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలోని యువశక్తి యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీనవరాత్రుల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.యాదవ బజార్ లో ప్రతి సంవత్సరం మాదిరిగా అమ్మవారూ తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలుగా భక్తులకు దర్శనమిస్తూ కొలిచేవారికి కొంగుబంగా పూజలందుకొంటున్నారు. అర్చకులు సూర్యనారాయణ శర్మ అభిషేకాలు,వేదమంత్రాలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం కనకదుర్గమ్మ మండపం ముందు బతుకమ్మలను చుట్టు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పాటలకు చిందులు వేస్తూ కోలాటాలతో ఆటపాటలతో ప్రత్యేక నృత్యాలు చేస్తూ సందడి చేయగా చిన్నారులు కేరింతలు బతుకమ్మ పండగశోభ వర్ణితమై పండుగ వాతావరణం నెలకొన్నది.నవరాత్రులు ముగిసేవరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,శాంతి శ్రేయస్సులు తీసుకురావాలని,అమ్మ వారి కరుణ కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని యువశక్తి యూత్ సభ్యులు ఆక్షించారు.

## మహాలక్ష్మి గా అలరించిన వాసవి మాత

**కోదాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం స్థానిక కోదండ రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులను అలరించారు.ప్రాతకాలం నుండే భక్తులు అధికసంఖ్యలో అమ్మవారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు.300 మందికి పైగా మహిళలు కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.పట్టణానికి చెందిన తవిడిశెట్టి నాగేశ్వరరావు,ఆదిలక్ష్మి దంపతుల సౌజన్యంతో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు ఓరుగంటి ప్రభాకర్లు ప్రారంభించారు.సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు చండీ హోమ కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకట్‌నారాయణ,సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్యసంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గరిన శ్రీధర్,హుస్సేన్ రావు,యాద సుధాకర్,వంగవీటి గోపి, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

త్రిపురారం. ప్రభాతవా ర్త:

పాపి భారత పౌరులుగా ఎదగవలసిన విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సామాజిక స్పృహ కలిగి ఉండి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ క్రైగూ రి నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వినియోగం, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకునే విద్యార్థి దశలోనే కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని అందుకనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని విద్యను దర్శించుకుని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజంలో మంచి పౌరులు ఎదగాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలతో పాటు, సైబర్ నేరాలకు గురికాకుండా తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులు తాత్కాలిక ప్రయోజనాలను ఆశించకుండా చెడు విషయాల పట్ల ప్రభావితం కాకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల పాత్ర తదితర సామాజిక సేవా దృక్పథంతో విద్యార్థులు మెలగాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, అగ్ని, రోడ్డు



ప్రమాదాలు తదితరములపై 100, 1930 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లింగయ్య, స్థానిక కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే చంద్రశేఖర్, సహాయ ఆచార్యులు డాక్టర్ నళిని, స్వాతి, లిఖిత బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులున్నారు.




## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



.పెద్దవూర, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

సాదారణ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విదాలుగా సన్నదం కావాలని శుక్రవారం ఎంపీడీఓ ఉమాదేవి ఒక ప్రకటన లో తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పెద్దవూర మండల అధికారులు, సహాయ టర్నింగ్ అధికారులకు స్టేజీ1, స్టేజీ2 మరియి ఏఆర్ఓ లకునేడు ఈ నెల 27 న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో శిక్షణ కార్యక్రమం ఉందని తెలిపారు. ఈ శిక్షణ లోనియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించేలా శిక్షణ ఉపయోగ పడుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.

## యల్.ఓ.సి చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



అనుముమండలం శ్రీనాథపురం గ్రామానికి చెందిన పాల్వాయి రవికి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి మిర్యాలగూడ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్సీ దృషికి తీసుకురావడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించటం జరిగింది. లివీది చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ కోటిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26.



అణగారిన సంబంధ వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ అని మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఐలమ్మ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నారాయణదాసు అంజయ్య మండల అధ్యక్షులు, వట్టికోటి శ్రీను మండల ప్రధాన కార్యదర్శి పట్టణ అధ్యక్షులు, జూపల్లి నాగరాజు(కోటి)మండల యూత్ అధ్యక్షులు, దామెర్ల శ్రీను, ఖమ్మం పాటి కోటేష్, అనుముల శ్రీను, జూపల్లి చంద్రం, జూపల్లి ప్రకాష్, పాతనబోయిన వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



హాలియా మున్సిపాలిటీ బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు శుక్రవారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ చవ్వకుల రాజు, వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, సైదులు, బాలకృష్ణ, నవీన్, క్రాంతి, చారి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ల్యాండ్రీ షాపు ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



హాలియా పట్టణ ల్యాండ్రీ షాపు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో భూమి కోసం విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రేబిల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అనుముల దుర్గయ్య , ప్రధాన కార్యదర్శి దుండిగళ్ల శీను, అనుముల అనిల్ కుమార్, అనుముల శ్రీనివాస్, ఖమ్మంపాడు సైదులు, గోలి శంకర్ , సిగబట్ల లక్ష్మయ్య, బొమ్మ పాల ఈదమ్మ, పగిళ్ల గౌరమ్మ పాల్గొన్నారు.

## గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేయాలి

పెద్దవూర, సెప్టెంబర్26: ప్రభాతవార్త ,

గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేయాలని గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధిఅధికారి మూడవ త్ చత్రు నాయక్ అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసంకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పీఎం ధర్తీ ఆబ ఆది కర్మయోగి అభ్యాన్ పథకం ద్వారాకనీస వసతులు లేనటువంటి నివాస ప్రాంతాలలో ఉంటున్నటువంటి గిరిజన ప్రజలకు రోడ్లు మరియు డ్రైనేజ్, నీళ్లు, ఆరోగ్యం, విద్యుత్తు, గృహ నిర్మాణం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, జల్జీవన్ ద్వారా గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు, సికిల్ సెల్ ఎనిమియా క్యాంపు ల ద్వారా గిరిజన తండాల్లో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, అంగన్వాడి సెంటర్స్ కు నూతన భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో దశలవారీగా చేపట్టాల్సిన పనులకు అంచనాలను రూపొందించి గిరిజన సంక్షేమం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూ, గిరిజన ప్రజల జీవన ప్రమాణాల నైపుణ్యాల పెంపుదలకు మరియు తండాల అభివృద్ధికి గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు పెద్దవూర మండలం లోని, నీమా నాయక్ తండ, పొట్టి వాణి తండా, కుంకుడు చెట్టు తండా మొదలైన గిరిజఆవాస ప్రాంతాలను కలుపుతూ, ఆది కర్మయోగి సేవ కేంద్రాలుగా సంబంధిత గ్రామపంచాయతీల భవనాలను ఆది సాతి కేంద్రాలుగా గుర్తించి, తదనంతరం గ్రామస్తులతో కలిసి తండాల్లో కలియ తిరుగుతూ, విలేజ్ యాక్షన్ ప్లాన్ రూపొందించుటకు ఆదికర్మ యోగి అభ్యాన్ పథకం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించడం జరిగిందన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మంగతాయారు, ఏపీఎం రాందాస్ నాయక్, పెద్దవూర బ్లాక్ మాస్టర్ ట్రైనర్ కొల్లు బాలకృష్ణ, తిరుమలగిరి బ్లాక్ మాస్టర్ ట్రైనర్ వై శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ, హాస్టల్ వర్కర్స్ నాగేందర్, లింగయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మరియు ఆయా జిపి ల గ్రామస్తులు పాల్గొనడం జరిగినది

## సామూహిక కుంకుమర్చనలు

ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 26 :



దేవినవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ ఆవరణం లో యువత ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలల్లో ఐదవ రోజూ శుక్రవారం మహా లక్షి ్మ అవతారం లో దర్శనం ఇచ్చారు ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు హరిప్రియ దంపతులచే వేద మంత్రా ఉచ్చారణ తో ఘనంగా అమ్మవారిని మహాలక్షి ్మ అవతారం లో అలంకరించారు. పూజ కార్యక్రమంలో శాగం నాసర్ రెడ్డి కీర్తి దంపతులచే నిర్వహించి అన్నతరం సుమారు యాబై మంది మహిళలచే సామూహిక కుంకుమర్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విగ్రహ దాత వెన్నపూసల శ్రీనివాస్ రెడ్డి పుష్ప దంపతులు అలంకరణ దాత చవ్వ శ్రీనివాస్ రెడ్డి సంధ్య దంపతులు మంగమ్మ రమణ సుమతి సునీత హేమలత శ్రీలత పిట్టల మాదవి పాసపులేటి జ్యోతి కమిటీ సభ్యులు గోపిక్రిష్ణ గోపునాధ్ ప్రశాంత్ నితిన్ సందీప్ చెన్నకేశవ రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## నందికొండ మున్సిపాలిటీ లో ఘనంగా ఐలమ్మ జయంతి

నాగార్జునసాగర్. ప్రభాతవార్త సెప్టెంబర్ 26

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ నందు చాకలి ఐలమ్మ 130 వ జయంతి ఉత్సవాన్ని కమిషనర్ చింతా వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఆయన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణా గడ్డ మీద భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజలలో చైతన్యం నింపి స్ఫూర్తిని రగిలించిన గొప్ప ఆదర్శమూర్తి అని అందరు ఆమె స్ఫూర్తి తో ఆమె అడుగుజాడలలో నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ చింతా వేణు తో పాటు పెద్దవూర రెవిన్యూ ఇన్స్పెక్టర్ దండ శ్రీనివాసరెడ్డి, ఉద్యమకారులు హిరేకార్ రమేష్. జానకి రెడ్డి జీ, సపావత్ చంద్రమోళి నాయక్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యాలు క్షీ ంచి విష జ్వరాలతో అవస్థలు



నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 26

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని మరియు స్థానిక సంస్థల కలెక్టర్ నారాయణ అమిత్ గారిని కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఒకసారి నందికొండ మున్సిపాలిటీ సందర్శించి పరిశుభ్రమైన నందికొండగా మార్చాలని కలెక్టర్ గారిని కోరినట్లు తెలిపారు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ కు దేశ విదేశాల నుండి పర్యాటకులు వస్తుంటారు కావున మున్సిపాలిటీని ఎప్పటికప్పుడు చెట్లను తీసివేస్తూ చెత్తకుప్పలు ఎత్తి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు రమేష్ జి తెలిపారు

# గొర్రెల యూనిట్ల పంపిణి పథకం కొనసాగించాలి

గట్టుప్పల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): గొర్రెల యూనిట్ల పంపిణి పథకం కొనసాగించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో అచ్చిన శ్రీను అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ డిడిలు కట్టి పెండింగ్‌లో ఉన్నవారికి వెంటనే గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలని,పెంపకందారుల బ్యాంకు ఖాతాల ఫ్రీజింగ్ ఎత్తివేయాలని,ప్రమాదంలో మరణించిన గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,జీవాలకు ఇన్సూరెన్స్ పథకం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.559,10,16 జీవోలను అమలు




చేయాలని,ఫారెస్టు భూముల్లో మేపకుండా వేధిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని,సీజనల్ వ్యాధులపై వ్యాక్సిన్లు మండలస్థాయిలో అందుబాటులో ఉంచాలని కోరారు.పశువుల దవాఖానల్లో డాక్టర్ల ఖాళీలను భర్తి చేయాలని,నిరుద్యోగ యువతకు సబ్సిడి రుణాలు అందజేయాలన్నారు.గొర్రెల మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 30న మునుగోడు మండలకేంద్రంలో జరుగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, అన్ని మండలాలనుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.అనంతరం సొసైటీ అధ్యక్షుడు కొండే సత్తయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వృత్తిసంఘాల రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం,కర్నాటి మల్లేశం,చాపల మారయ్య,జెర్రిపోతుల ధనుంజయ, కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,మునుకుంట్ల బుచ్చిరెడ్డి,బండ నరేందర్,సుర్గి యాదయ్య, రావుల వెంకటయ్య,మందుల శంకరయ్య,కుందె రాజు,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



చండూరు,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ కార్యక్రమం

చండూరు,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండలంలో అంగన్వాడీ సిబ్బంది,సూపర్వైజర్ యాదమ్మలు కలిసి



శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ యాదమ్మ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.గర్భిణీలు,బాలింతలు పోషకాహారలోపం లేకుండా మంచి పౌష్టికర ఆహారం తీసుకోవాలని సూచించారు.ఆకుకూరలు,కూరగాయలు,చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు.కార్యక్రమం అనంతరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు

చండూరు రూరల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): మండలంలోని పుల్లెంల గ్రామంలో రామాలయంవద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహాలక్ష్మి అవతారం అవతారంలో ఉన్న అమ్మవారికి చెరుకు లింగయ్య సైదమ్మ దంపతులు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగాకుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.సౌభాగ్యానికి చిహ్నం కుంకుమ.కుంకుమ పూజ అనేది అమ్మవారికి సమర్పించే ఒక ఆచారబద్ధమైన పూజ.సౌభాగ్యం,పవిత్రత,శుభానికి సంకేతం. కుంకుమార్చ నలో దేవతా నామాలను జపించి,ప్రతి నామానికి చిటికెడు కుంకుమను సమర్పిస్తారు.ఇది భక్తుల సమర్పణ,దైవిక శక్తిని ఆహ్వానించడంవల్ల కృప, రక్షణను కోరడాన్ని సూచిస్తుంది.ఈ పూజవల్ల కోరికలు నెరవేరుతాయని, ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తులు విశ్వాసంతో కుంకుమార్చన పూజలు చేస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మనోహర్‌రెడ్డి,పిన్నింటి నరేందర్‌రెడ్డి,గోపిడి నర్సి రెడ్డి,పిన్నింటి వెంకట్‌రెడ్డి, ముక్కాముల రాజు,గుండెబోయిన దిలీప్,నకిరేకంటి రాము,చెరుకు దుర్గాప్రసాద్,జాజుల రవి,బొబ్బల జనార్దన్‌రెడ్డి,బద్దం అంజిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కిరణ్,విష్ణు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



గట్టుప్పల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): చిట్యాల ఐలమ్మ 130వ జయంతిని గట్టుప్పల్ మండలంలో శుక్రవారం ఘనంగ నిర్వహించారు.పగిళ్ల భిక్షం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం,భుక్తికోసం ,వెట్టిచాకిరీ విముక్తికోసం జరిగిన పోరాటంలో చిట్యాల ఐలమ్మ ఆనాటి తెలంగాణ ప్రజలకు పోరాట స్ఫూర్తి అనేకమందికి విముక్తి కలిగించారన్నారు."బాంచన్ దొర నీ కాల్మొ మొక్కుతా' ' అన్నవారిని సైతం బంధుకులు పట్టించి నాటి తెలంగాణ సాయుధపోరాటంలో నిప్పు కణికలా ఐలమ్మ పోరాడారని,ఆమె ధైర్యసాహసాలను నేటి మహిళలను పుణికిపుచ్చుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బండ శ్రీశైలం,కర్నాటి మల్లేశం,ఐతరాజు హనుమంతు,కర్నాటి సుధాకర్,ఒట్టికోటి మహేష్, పగిళ్ల హనుమంతు,రాములు,సాయిబాబా,నరేష్,గోలి భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ




మర్రిగూడ,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): మర్రిగూడ మండలంలోని 30పడకల ఆసుపత్రిని శుక్రవారం డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు.రోగులకు అందిస్తున్న డయాలసిస్ సేవలతోపాటు మధ్యాహ్న భోజన సరఫరా గురించి ఆరా తీశారు. విధులపట్ల నిర్లక్ష్యంవహిస్తే సహించేదిలేదని,డాక్టర్లు,సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. షాలిని, డా.దీపక్,సిబ్బంది ఉన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు ఆదర్శం

మర్రిగూడ,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): భూమికోసం భుక్తికోసం పేద ప్రజల విముక్తికోసం చాకలి ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటాలు భావితరాలకు ఆదర్శనీయమని పలువురు నేతలు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగడాల లింగయ్య,మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య,మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,నల్ల యాదయ్య,బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి కొలుకులపల్లి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.






## దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎస్సైకి ఆహ్వానం

మునుగోడు సెప్టెంబర్ 26 ప్రభాత వార్త



మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ శివరామ ఆలయములో జరుగుతున్న దసరా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శుక్రవారం మునుగోడు ఎస్సై ఇరుగు రవి కుమార్ ను ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం శుక్రవారం ఆయనను కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసి శాలువాతో సన్మానించి శివశక్తి పీఠం జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమాళ్ల ప్రమోద్ కుమార్, అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

## శివ ఫ్యాషన్ మెన్స్ వేర్ గ్రాండ్ ఓపెనింగ్

మునుగోడు సెప్టెంబర్ 26 ప్రభాత వార్త



మండల కేంద్రంలో "శివ ఫ్యాషన్ మెన్స్ వేర్" నూతన షాపు ను శుక్రవారం ఈఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ బ ా న్ ర ి ్ ు ో ి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెండీ మెన్స్ వేర్ కలెక్షన్‌ను అందించేలా మునుగోడులో కొత్త ఫ్యాషన్‌కు నాంది పలికేలా ఉందని అన్నారు. ఈ షాపును మునుగోటి శివ ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాలు, యువత భారీగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఈఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ , ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్, శివ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఋషి కుమార్‌కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం

గట్టుప్పల్ ప్రభాతవార్త 27



వెల్మకన్నె గ్రామానికి చెందిన రావుల బాబు (దాసరి) కుమారుడు రావుల ఋషి కుమార్ అనారోగ్యంతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని రెయిన్బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాల ఆధ్వర్యంలో ఋషి కుమార్ తల్లిదండ్రులు మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆయన క్యాంప్ ఆఫీసులో కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే రెయిన్బో హాస్పిటల్ వైద్యులను ఫోన్ ద్వారా సంప్రదించి ఋషి కుమార్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం బాలుడి చికిత్స కోసం తక్షణ సహాయం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా, బాలుడి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని డాక్టర్లను కోరుతూ,"తల్లిదండ్రులు డబ్బుల గురించి ఎలాంటి ఇబ్బంది పడవద్దు" అని వైద్యులకు సూచించారు.

## చాకలి ఐలమ్మ జయంతి

చండూరు రూరల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త): చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో బి.యాదగిరి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అ ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**చిట్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



పురపాలక సంఘ కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ డి శ్రీను చాకలి ఐలమ్మ పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నూజ్హత్ ఫాతిమా, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి శి. ధనలక్ష్మి, మునిసిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో : భూమి కోసం, భుక్తి కోసం జరిపిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో తెగబడి, నిలబడిన వీరవనిత చాకలి ఐలమ్మ ను నేటి యువత, మహిళలు ఆదర్శం గా తీసుకోవాలి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. ఐలమ్మ చిత్ర పటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లతో కలిసి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు యాదయ్య, నర్సింహ, గుడిసె లక్ష్మినారాయణ, అక్కెనపల్లి నాగయ్య, జిట్ట స్వామి, బొడ్డు బాబురావు, మాదరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 26**



షిర్డీ సాయిబాబా సంస్థన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు పురస్కరించుకొని ఈ 5 వ రోజు మహాలక్ష్మి అవతారం, నవదుర్గ గౌరమ్మ ల పూజ మహాలక్ష్మి అమ్మ వారికి 108 గిన్నెల తో మహా నైవేద్యం వేద పండితులు మురళీధర్ శర్మ, వినయ్ శర్మ, నవీన్ శర్మ, బృందముచె మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమమానికి ట్రస్ట్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి కోశాధికారి వుప్పల వెంకటరమణ, వలిశెట్టి స్వప్న, బండారు వేణుగోపాల్, పిల్లలమర్రి సునీత,జోర్రిగల శ్రీనివాస్,బ్రహ్మదేవర వేణు,పిల్లలమర్రి శ్రీనివాస్, గగ్గినేపల్లి రంగా రెడ్డి, మీలా సోమన్న,కాశం రాము, ట్రస్ట్ సభ్యులు, సేవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం చేశారు.

## మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం

**చిట్యాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, దేవి, తడక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వేముల

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 26**

నకిరేకల్ పట్టణంలోని ఇందిరాగాంధీ మెయిన్ సెంటర్లో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం అనంతరం వారు మాట్లాడుతూ.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి



తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక., తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ చమల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షుడు ఏసు పాదం, వార్డ్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు తదితరులు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేతేపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 26**



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లోనితెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 106 జయంతి కేతపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. భూస్వామ్య దొరల జమీందారీ దేశ్ముకులకు వ్యతిరేకంగా జరిగిన, కడవెండి దొర విసునూరు రామచంద్రారెడ్డి కి వ్యతిరేకంగా రోకలి బండలతో కారం పొట్లాలతో తుపాకులతో తన్ని తరిమికొట్టిన చాకలి ఐలమ్మ కి కేతపల్లి మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం వడ్రానకు మధుబాసిని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పోరిండ్ల సైదులు బహుజన కార్మిక సంఘాల సమాఖ్య బొల్లి కొండ లింగయ్య, యాదవ్ బహుజన కమ్యూనిస్టు పార్టీ, బిసిపి నల్లగొండ జిల్లా నాయకులు చెట్టుపల్లి కాశీరాం, బహుజన మహాసభ, బిఎం ఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ వడ్రనపు సైదులు,కార్మిక సంఘాల సమాఖ్య, కోట పుల్లయ్య మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జటంగి వెంకట నర్స్ యాదవ్ మాజీ జెడ్పిటిసి, కేతపల్లి అలుగుబల్లి జోగి రెడ్డి, నగరికంటి మంగమ్మ కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం నాయకురాలు, అయితగోని అనిత మహిళా మోర్చా జిల్లా నాయకురాలు, జటంగి ముత్తమ్మ మాజీ సర్పంచ్, కేతపల్లి జటంగి పిచ్చయ్య సిపిఎం నాయకులు, నందిపాటి ఆంధ్రయ్య, తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు

## కోటయ్యను పరామర్శించిన పలువురు నాయకులు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 26** మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ తండ్రి కోటయ్య వైరల్ జ్వరంతో నల్లగొండ సాయి శ్రీనివాస్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ సమ్మద్ భాయ్ లు శుక్రవారం ఆస్పత్రిలో ఆయనను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.




## బండారు యాదగిరికి నివాళులర్పించిన నాయకులు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 26**



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు బండారి యాదగిరి గురువారం అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల ఎల్లారెడ్డిగూడెం చెరువుగట్టు దాసరి గూడెం తదితర చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పెద్దలు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, సంతాపాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో అనంతరెడ్డి, రామలింగయ్య, రవి,శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో ఘనంగా దుర్గామాత పూజలు

**కట్టంగూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త,**



మండల కేంద్రమైన కట్టంగూర్ లోని అంబేద్కర్ నగర్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున దుర్గాదేవి అమ్మవారి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం పూజారి, పంచాంగ కర్త రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలలో ఉన్న స్వాములు మేకల రమేష్ స్వామి, పిల్లి మహేష్ స్వామి, మునుగోటి కళ్యాణ్ స్వామి, ఊట్కూరి నాని స్వామి, కురుమర్తి గ్రామానికి చెందిన రాంబాబు స్వామి, సందీప్ స్వామి, జయ ప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, హరీష్ స్వామి, హరీష్ స్వామి, మహేష్ స్వామి, ప్రణయ్ స్వామి, రామకృష్ణ స్వామి, విజయ్ స్వామి, సందీప్ స్వామి, సాయి స్వామి, దమ్ము స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి కుటుంబాలకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

**కట్టంగూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గుండు బలరాం గౌడ్ అకాల మరణం చెందగా, డ్రైవర్ సలీం తల్లి మరణించడంతో ఆయి కుటుంబాలను శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సందర్శించి వారి మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహాగౌడ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహా గౌడ్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చౌగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్ గౌడ్, జిల్ల యాదయ్య, అంతటి నాగేష్, అయితగోని సైదులుగౌడ్, ఎరకల శ్రీనివాస్ గౌడ్, పోగుల నరసింహాగౌడ్, ఎరుకల అంజయ్య గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు ఎలాంటి తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 26 :** గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకై నియ మించబడిన నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. శుక్రవారం తన చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచా యతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకో వద్దని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమా వళి అమలు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్పోర్ట్ ,ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించా లన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నోడల్ అధి కారులుగా నియమించబడిన శాఖల అధికారులు వారి శాఖలో పనిచేసే సిబ్బంది సేవలను ఎన్నికలలో వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వ హించాలని, ఎక్కడ అపోహలకు తావివ్వ వద్దని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజ రయ్యారు. కాగా గ్రామపంచాయతీ నోడల్ అధి.కారులుగా ఈ క్రింది అధికారులు నియమించ బడ్డారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి, బిక్షపతి , బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి సుజాత, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డీఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారిగా నల్గొండ ఆర్డిఓ, సిపిఓ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ నోడల్ అధికారిగా డిసిఓ పత్యా నాయక్, ఎన్నికల పరిశీలకుల నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి. రమేష్ ,బ్యాలెట్ పత్రాల నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, హెల్ప్ లైన్ కంప్లైంట్స్ నోడల్ అధికారిగా జిల్లా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డిపిఓ కార్యాలయ ఏవో ఎస్ కృష్ణను జిల్లా కలెక్టర్ నియమించారు.

# జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

**పండగపూట పస్తులతో ఉంచొద్దు**
**వేతనాలు ఇవ్వకపోతే సమ్మెలోకి వెళ్తాం**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ   ్మనారాయణ**



**నల్గొండ కలెక్టరేట్ సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులను పండగపూట పస్తులతో ఉంచొద్దని 3 నెలల వేతన బకాయిలను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని లేకపోతే సమ్మెలోకి వెళ్తామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని ప్రభుత్వా న్ని హెచ్చ రించారు. శుక్ర వారం గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఓ ధర్నా వద్దకు వచ్చి హామీ ఇచ్చారు. ఈ ధర్నా నుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పండుగలు వస్తున్నాయని ఇప్పటికే మూడు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని మళ్లీ ఇప్పుడు సెప్టెంబర్ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని చెప్పిన నాయకులు హామీలు విస్మరించి పోరాడితే పెండింగ్ వేతనాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నాయని ఇప్పటికే కార్మికులు కుటుంబాలు గడవడం కోసం అప్పులు చేశారని ఈ పరిస్థితుల్లో వేతనాలు ఇవ్వకపోతే పస్తులతో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సెలవుల పేరుతో కోత పెట్టకుండా వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ను కాకుండా జిపి లోని జనరల్ ఫండ్ నుండి కార్మికులకు వేతనాలు ఇస్తూ వేతనాల కోసం వచ్చిన బడ్జెట్ ను ఇతర అవసరాలకు గతంలో వాడారని ఇప్పుడు అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జనరల్ ఫండ్ నుండి కార్యదర్శులు ఖర్చు పెట్టుకోవాలంటే ఎస్ టి వో లో ఫ్రీజింగ్ అవుతుందని కార్మికుల వేతనాలు అంటే త్వరగా వస్తాయని ఈ రకమైన తంతు నడుపుతున్నారని అన్నారు. కార్మికులు మూడు నెలలుగా అప్పులు అప్పులు చేసి ఆర్థిక సమస్యలతో కుటుంబాలు గడవక అర్ధాలతో అలమటిస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గుడ్డి గుర్రం పండ్లు తోముతుందా అని ప్రశ్నించారు.ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ఇతర పార్ట్ టైం వర్కర్స్ కూడా వేతనాలు ఇవ్వాలని అన్నారు. లేకపోతే పనులు బంద్ పెట్టాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోతే సత్య నారాయణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్న అంజయ్య, నాయకులు పగిడిమరి సర్వయ్య, ఎండి జహీర్, ఎర్ర అరుణ, ఏర్పుల సైదులు, కంచర్ల జానయ్య, కొండేటి నరసయ్య, అలివేలు, సైదులు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిది

**బద్దం సుధీర్ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**

**తిప్పర్తి సెప్టెంబర్ 26 ప్రభాత వార్త** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో శుక్రవారం తిప్పర్తి గ్రామపంచాయతీలో తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న వారికి సీఎం సహాయనిధి ఆర్థిక సాయం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు ఎవరైనా పేదవారు అనువార్య పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులతో గురైతే వారికోసం వైద్య సేవలు కార్పొరేట్ దీటుగా అందుతాయని ఈ సేవలు పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ. పల్లె ఎల్లయ్య. ఆదిమూలం ప్రశాంత్. కుక్కల రమేష్ రెడ్డి. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. పల్లె నాగయ్య. ఎష బోయిన పరుశురాం. గుండెబోయిన సైదులు. పల్లె సంతోష్. రావుల సింధు. మేడబోయిన నాగమ్మ. పల్లె సరిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా టపాసులు అమ్మకాలు

**ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముతూ ప్రజల జేబులను చిల్లు చేస్తున్నారు**
**చర్యలు తీసుకోవడంలో నిరక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు**



**దేవరకొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో దేవరకొండ పట్టణంలో టపాసుల వ్యాపారాలు చేయడానికి సిద్ధమవు తున్నారు. అయితే ఈ ఏర్పాటుకు పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఇవన్నీ ఏమి పట్టనట్టుగా పట్టణంలో పలు ప్రాంత దుకాణాలలో ఎలాంటి అనుమతులు పొందకుండా, లైసెన్సులు లేకున్నా, భద్రత పరిమాణాలు పాటించకుండా తమకు ఇష్టం వచ్చినట్టు కూరగాయల దుకాణంలో కూరగాయలను అమ్మినట్టు టపాసులను పట్టణంలో అమ్మేస్తున్నారు. టపాసుల రేట్లను కూడా ఇక్కడి వ్యాపారులు సిండికేటుగా మారి ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముతూ ప్రజల జేబులను చిల్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే చుట్టుపక్కల ఉన్న అన్ని భవన సముదాయాలు అగ్నికి ఆహుతి అవుతాయి. ప్రమాదం జరిగిన తర్వాత నష్ట పరిహారాన్ని, ప్రమాద తీవ్రతను పరిగణించడానికి మాత్రమే అధికారులు ఉన్నారని ఇక్కడి ప్రజలు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. అంతా తెలిసి కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పాలన అధికారి దీనిపై దృష్టి చాలించి తగు చర్యలను తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నల్లగొండ వార్త

# నేడు జిల్లా కేంద్రానికి మంత్రి కోమటిరెడ్డి రాక

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 26 :**

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శనివారం నల్లగొండ నియోజకవర్గంలో పర్యటించరున్నారు. ఉదయం 9గంటలకు మంత్రి క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్) లో ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి కార్యాలయం తెలిపింది. ఉదయం 10 గంటలకు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని, ఉదయం 11గంటలకు నల్గొండ పట్టణంలోని ఐటిఐ సెంటర్ లోనూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ సెంటర్ ను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 12:30గంటలకు అన్నారెడ్డిగూడెం కు చెందిన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు అందజేస్తారని, మధ్యాహ్నం 1:30 గంటలకు కనగల్ మండలం తెల్లికెంటిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనీ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తారని పేర్కొన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 26 :** తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నాగర్జున సాగర్ రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని , ఆనాటి దేశ్ ముఖ్ లపై తిరుగుబాటు చేసి భూ పోరాటానికి నాంది పలికారని , తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతో ఉందని,రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ,ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఏఆర్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 26:** జిల్లాలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురుకి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పట్టీలు అందజేసి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని తమకి అప్పగించిన విధులు క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు సంతోష్, శ్రీను తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఒక వరం లాంటిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బెల్లి ఎల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందాడు. సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు ఎమ్మెల్యే వీరేశం చొరవతో మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్.ఓ.సి చెక్కును శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోటె మారయ్య, నాయకులు ఆగు ఆనంద్, గోపగోని సహదేవ్, బాలగోని గణేష్, వనం చంద్రశేఖర్, బెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారికి బొక్క జైపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాయరావుపేట గ్రామ పంచాయతీ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం బొక్క జైపాల్ రెడ్డి గారి సహకారంతో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ బొర్ర రమేష్, ఎరుకల సుమన్ గౌడ్, కొలను దేవేందర్ రెడ్డి, మంచాల రవికుమార్, జక్కినగేష్, బద్దం శేఖర్ రెడ్డి, భానోత్ నరేందర్ నాయక్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జక్కి నరసింహ్మా, దొంతి రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు గ్రామంలో టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాలరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, టిఆర్ఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల అశోక్, మండల నాయకులు గాండ్ల రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకబోయిన రాజమల్లేష్, మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, ములగరం పాండు, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల రమేష్ గౌడ్, చీర ఐలయ్య, దేశం శ్రీకాంత్ గౌడ్ కడెం జంగయ్య, ఆర్మల్ల యాదయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడిగాళ్ల బాబురావు, కడెం పాండు రంగం, పెంటబోయిన వెంకటేష్, మంద శ్రీశైలం, ఉల్సి జగదీష్ గౌడ్, కొంగల నర్సింగరావు, మంద భాస్కర్, మట్టా లింగం గౌడ్ కురిమిండ్ల భానుచందర్ గౌడ్, శివగాల్ల రాజు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి మహిళా చైతన్యాన్ని చాటిచెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ

భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ప్రపంచానికి మహిళా చైతన్యాన్ని చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జన్మదినం సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గేటు వద్ద ఏర్పాటుచేసిన ఆమె విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జన్మదినం సందర్భంగా ఆమె విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలను పట్టిపీడిస్తున్న దొరల దోపిడి పీడన, జాగీర్దార్, పటేల్ పట్వారిలా అరాచకాలను, నైజాం రజాకర్ ముకల దోపిడీ దౌర్జన్యాలపై పోరాడి నరహంతకుడు విసునూరు రామచంద్రారెడ్డిని తరిమికొట్టడంలో వ్యవహరించిన తీరు నేటి తరానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆమె ఆశయ సాధనకు పునరంకితం కావడమే ఆమెకి ఇచ్చిన ఘన నివాళులు అని అన్నారు. ఆమె చిన్ననాటి నుండి దొరల, దోపిడీదారుల పీడలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేస్తూ ఆంధ్ర మహాసభ సభ్యురాలుగా చేసి విసునూరు దొర రామచంద్రారెడ్డి దోపిడీ దౌర్జన్యాలు, వెట్టి చాకిరి విముక్తి, భూమికోసం, భుక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన పోరాడిందని అన్నారు. ఆమె ఒక్క కులానికే కాదు సబ్బండ కులాల అభ్యున్నతికి పాటుపడిందన్నారు. ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ పల్లెల్లో అనేక గ్రామాలలో నాడు దొరలపై తిరుగుబాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, రజక సంఘం నాయకులు మైసొళ్ల రామ నర్సు, లక్ష్మీ నర్సు, ప్రవీణ్, నరసింహ, యాదగిరి, గరిసె రవి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, జంగారెడ్డి, కొండూరు భాస్కర్, బెలీదే నాగేశ్వర్, ఉలిపె మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల బకాయిలను చెల్లించాలి

రామన్నపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన బకాయిలు 124 కోట్ల రూపాయలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు చిట్టిమాల కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బకాయిలు చెల్లించకపోతే వచ్చేనెల ఒకటి రెండు తేదీల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు, అయినా ప్రభుత్వం దిగిరాని ఎడల మరుసటి రోజు అయిన మూడవ తారీకు నుండి సామూహికంగా రేషన్ దుకాణాలను బంద్ చేస్తామని హెచ్చరించారు. దసరా పర్వదినం సమీపిస్తున్న తరుణంలో రేషన్ డీలర్లకు ఆరు నెలల కమిషన్ బకాయిలు చెల్లించకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డీలర్లకు రావలసిన కమిషన్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

## మహిళ ఆరోగ్యమే సమాజానికి మేలు.

**బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి సమాజానికి మేలు అని డిఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయంలో స్వస్త్!! నారీ సశక్తి అభియాన్‌లో భాగంగా మహిళలకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మెరుగైన వైద్యం అందించడానికి స్పెషలిస్టులు డాక్టర్ల చేత సేవలందిస్తున్నామన్నారు. ప్రతి మహిళ ఈ ఆరోగ్య సేవలను ఉపయోగించుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. ఆరోగ్య క్యాంపులో 8 రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓ సాయి శోభ, పిహెచ్‌సి డాక్టర్ మోనికారెడ్డి, డాక్టర్ పావని, చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

పలువురికి తీవ్ర గాయాలు

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో బాలుడు





మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం చందుపట్ల గ్రామ పరిధిలోని కుమ్మరిగూడెం స్టేజి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెంకు చెందిన చేకూరి నరసింహ తన కూతురు స్నేహ, మనవడు అభిరామ్, తమ్ముడి కొడుకు నిఖిల్, విజయనిర్మల లు దసరా పండగ నిమిత్తం హైదరాబాద్ నుండి మోత్కూర్ కు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో అభిరామ్ (4) అక్కడికక్కడే మృతి చెందగా స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన ముగ్గురిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు.

## రాయగిరి చెరువులో గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

భువనగిరి మండలం రాయగిరి చెరువులో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తుల మృతదేహాలు తెలుగులోకి వచ్చిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. భువనగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణానికి చెందిన కూరేళ్ల యాదగిరి శానిటరీ వృత్తి లో భాగంగా బతుకమ్మ పండుగ ఏర్పాట్ల నిమిత్తం రాయగిరి చెరువులో పనులు నిర్వహిస్తుండగా చెరువులో ఇద్దరు గుర్తు తెలియని మృతదేహాలు కనిపించడంతో భువనగిరి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాలను బయటకి తీసి చూడగా ఒకటి మగ, మరొకటి ఆడ మృతదేహాలు కాగా గుర్తు పట్టటానికి వీలు లేనంతగా కుళ్ళి పోయి ఉన్నట్లు తెలిపారు. మగ మృతదేహం పై బ్రౌన్ కలర్ ఫుల్ హాండ్స్ షర్ట్, బ్లాక్ కలర్ పాంట్, ఆడ మృతదేహం పై పసుపు కలర్ చీర, బ్లౌస్ కలిగి ఉన్నాయని, సుమారు 4 రోజుల క్రితం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా భావించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు.

## రుద్రవెల్లి పోచమ్మ ఈదమ్మ లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన పోచమ్మ ఈదమ్మ ఆలయాల్లో ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సంధి గారి బసవయ్య, గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, బసవయ్య యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి బిఎల్ఆర్ కృషి అభినందనీయం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి తో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేస్తున్న బిఎల్ఆర్ కృషి అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, జిల్లా స్టార్ క్యాంపెనర్ పోల గాని వెంకటేష్ గౌడ్ లు అన్నారు. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో శుక్రవారం విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారం కొరకు గ్రామస్తుల విన్నపం మేరకు మంజూరు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి విద్యుత్ రూరల్ ఏఈ అమర్ సింగ్ నాయక్ తో కలిసి మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయినిపాలెం పరిసర గ్రామ ప్రజల, రైతుల వివిధ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు లో వోల్టేజి సమస్య నియంత్రించేందుకు నూతనంగా విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, అందుకు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు రుణపడి ఉంటారని, నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పై హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై లబ్ధిదారులే ప్రచారకర్తలుగా వ్యవహరించి ఇంటింటికి ప్రచార నిర్వహించి పార్టీకి బాసటగా నిలవాలన్నారు. నూతన విద్యుత్ ఉపకేంద్ర పనులను కొనితెగత్న పూర్తి చేసి వినియోగదారులకు విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు. లైన్మెన్ ఎలాచారి. అసిస్టెంట్ లైన్మెన్లు వెంకట్. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు తాళ్ల జనార్దన్, కస్తూరి భాస్కర్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ త్యాగాలు అద్వితీయం.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ( చిట్యాల) ఐలమ్మ త్యాగాలు అద్వి తీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. శుక్రవారం ఐలమ్మ1 30వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలను సంఘటిత పరిచిన ఐలమ్మ త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు దుర్గయ్య. బాసాని గిరి తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ. కార్యాలయ సూపర్డెంట్ పి. కరుణాకర్ రావు. హౌసింగ్ ఏఈ యమునా. సీనియర్ అసిస్టెంట్ జమాల్ పాషా. సిబ్బంది పృధ్వి శ్రీనివాస చారి. నారాయణ దాస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ టౌన్ 2 అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి,తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, సజ్జల నాగిరెడ్డి. బండారు ప్రసాద్. నాయకులు వెంకటరమణ. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### రాజకీయ ఉనికి కోసం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును విమర్శిస్తే సహించేది లేదు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో తండాలను జీపీలుగా మార్చి సాగునీటికి లిఫ్ట్ నిర్మాణాలు చేపట్టి అనేక పనులు చేసిన విషయాలను విస్మరించి ... మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పై ... వార్డు మెంబర్ గా గెలవలేని నాయకుడు, ఇతరులు రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్ ఎస్ జిల్లా నేతలు దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్, హతీరామ్ నాయక్ లు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని... ఎలాంటి అభివృద్ధి పనులు మొదలుపెట్టని కాంగ్రెస్ నేతలు సిద్ధంగా ఉన్నార అని సవాలు విసిరారు. ఇద్దరు వ్యక్తుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ నేపథ్యంలో .... యూరియా ధర్నా వీడియో చూపుతూ వాడపల్లి ఎస్ ఐ సాయి సిద్ధు నాయక్ ను విచక్షణ రహితంగా కొడితే... పోలీసుల చర్యను సమర్థిస్తున్న గిరిజన నేతలు జాతి ద్రోహులుగా మిగిలిపోయారని మండిపడ్డారు. ఎస్ఐ పై ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని గిరిజన నేతలు తమకు మద్దతుగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ ఎస్ నేతలు కుందూరు వీరకోటి రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవ్యనాయక్,,లావూరి శ్రీను ,ఆనంద్ నాయక్, దశ్రు నాయక్, సచిన్ నాయక్, పకిర నాయక్,రాంసింగ్ నాయక్, బైరం గోపి తదితరులున్నారు.

## బతుకమ్మ సంబురాలు జరుపుకున్న అంగన్వాడీలు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాత వార్త




ఐసీడీఎస్ దామారచర్ల ప్రాజెక్టు పరిధిలోని, మాడుగులపల్లి మండల కేంద్రం లో, పోషణా మాసంలో భాగంగా, గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సూపర్వైసర్ లక్ష్మి మాట్లాడుతూ, సరైన పోషణతో ఆరోగ్య వంతమైనా సమాజ నిర్మాణం కొరకు, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16వరకు పోషణా మాసం లో భాగంగా, గర్భిణీ మహిళలకు భాలింతలకు, కిషోర భాలికలకు, తీసు కోవాల్సి న, ఆహారం, జాగ్రత్త లపై అవగాహన కల్పించడం జరుగుతుందని మాట్లాడారు.కార్యక్రమం లో, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మొదలగువారు పాల్గొన్నారు

## ఫ్లై ఓవర్ నిర్మాణానికి దసరా రోజు ముహూర్తం ..

### మంత్రి కోమటి రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభం ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్



**మిర్యాలగూడ. సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** నార్కెట్పల్లి ఆద్దంకి రహదారి పై పట్టణం లోని నందిపాడు చౌరస్త వద్ద నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు దసరా రోజు ముహూర్తం ఖరారు అయినట్లు మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హైవే అధికారులతో కలిసి నిర్మాణ పనుల ప్రతి పాదనలను వివరించగా, అందుకు మంత్రి సమ్మతించినట్లు బీ ఎల్ ఆర్ పేర్కొన్నరు. విజయదశమి రోజున మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభించునున్నట్లు తెలిపారు.

## మిర్యాలగూడ




## ఎన్నికల లబ్దికోసమే ఉచిత వాగ్దానాలు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 26



మాడుగులపల్లి కేవలం ఎన్నికల లబ్ది పొందడం కోసమే ఉచిత వాగ్దానాలు చేస్తూ,నిన్నటి వరకు రైతుల గోడు పట్టించు కోకుండా, గ్రామ పంచాయితీ ఎన్నికలు సమీపిస్తుండ గా, యూరియాను తెప్పిస్తున్నారని సీపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భావనంలో మాట్లాడారు. ఈ సమావేశం లో సీపీఎం మండల నాయకులు నాగిరె క్రిష్ణ, సీపీఎం మండల కమిటీ నాయకులు బొంగరాల వెంకటయ్య, బొమ్మకంటి అంజయ్య,పతని శ్రీను,రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ

మాడుగులపల్లి, సెప్టెంబర్ 26ప్రభాత వార్త



మహిళా లోకానికి స్ఫూర్తి వీర నారి (చాకలి) చిట్యాల ఐలమ్మ జీవితం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం లో, నిజాం నిరంకుశత్వానికి, రాజాకార్ల ఆగడాలకు, ఏదురోడ్డి పోరాడిన తెలంగాణ బహుజన మహిళ, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిన,ఇంచార్జి ఎంపిడిఓ సంగీత.కార్యక్రమం లో, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది మొదలగువారున్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తం గా ఉండాలి : తహసీల్దార్

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 26 ప్రభాత వార్త** వాతావరణ కేంద్రం మరో మూడు రోజుల పాటు వర్ష సూచనలు ప్రకటించిన నేపథ్యంలో పాత మిద్దెలు రేకుల షెడ్ల కింద నివాసం ఉంటున్న వారు అప్రమత్తం గా ఉండాలని మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు కోరారు. 25వ వార్డ్ సంతోష్ నగర్ లో తెల్లవారుజామున వర్షాల కారణంగా కోళ్ల శ్రీనివాస్ పురాతన ఇల్లు కూలి నష్టం జరిగింది. శుక్రవారం కురిసిన వర్షానికి దెబ్బ తిన్న ఇండ్లను వారు పరిశీలించి మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలలో మట్టి గోడలతో నిర్మించిన ఇండ్ల లో నివాసం ఉండే వారు తాత్కాలికంగా ఎత్తు ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ మున్సిపల్ ఉద్యోగ సిబ్బంది కి సమాచారం ఇచ్చి సహాయ చర్యలు పొందాలని కోరారు. అదేవిదంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల గోపాల్ రెడ్డి, వార్డు ఇన్చార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, గోవర్ధన చారి, శ్రీనివాస్ రాథోడ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు



# నేరేడుచర్లలో శ్రీ విజయ దుర్గ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాత వార్త*

శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, ఆలయంలో నూతనంగా ప్రతిష్టించనున్న వారాహి అమ్మవారికి జలాభిషేకం చేశారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా పూజలు నిర్వహించగా భక్తులు బారులు తీరి జలాభిషేకం చేశారు, శ్రీ మహాలక్ష్మి ౣ దేవి అలంకరణ సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు, జలాభిషేకము కుంకుమార్చనల కార్యక్రమాలతో ఆలయ ఆవరణ మొత్తం మహిళా భక్తులతో కిటకిటలాడింది,





భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమాల్లో ఎస్ఐ నవీన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగండ్ల శ్రీధర్, కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, కొణతం రాంరెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, చిత్తలూరి పెద్ద సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, పెరబోయిన వీరయ్య, వెంపటి హరి, నారపరాజు రాము, కిషోర్, మద్రు శ్రీనివాసరావు, జనార్ధన్ రెడ్డి, పోలిశెట్టి వినయ్, మా శెట్టి మోహన్, నోముల మల్లేశం, చెరుకు రాము, చల్ల ప్రభాకర్ రెడ్డి, కట్ట వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

*నేరేడుచర్ల 26 నేరేడుచర్ల ప్రభాతవార్త*



వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని నేరేడుచర్లలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, బీసీ సంఘం మండల నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీను అవి రెండ్ల నాగేందర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ రజక సంఘం నాయకులుకొమరాజు వెంకట్, ఖమ్మంపాటి శోభ, బత్తిని శ్రీనివాస్, పేరుకే భరత్, ఉపేందర్, అజయ్, దుర్గయ్య, వెంకటయ్య, రమేష్ మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దిర్శించర్ల అంగన్వాడి3 కేంద్రంలో పోషణ్ మాసోత్సవం



*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దర్శించర్ల లోని అంగన్వాడి3 కేంద్రంలో శుక్రవారం పోషణ్ మాసోత్సవాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పిల్లలకు మొదటి 1000 రోజుల ఆహారం గురించి,0 నుండి 6 సంవత్సరాల పిల్లలు ఎదుగుదలకు తీసుకోవాల్సిన పోషకాహారం చిరుధాన్యాల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వి చంద్రకళ, హెల్పర్ జానకమ్మ, గ్రామస్తులు యూత్ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 5వ రోజు శుక్రవారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో, శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి ౣ దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రీ మహాలక్ష్మి ౣ అలంకరణలలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడానికి మహిళా భక్తులు బారులు తీరారు, నేరేడుచర్ల పట్టణము మండలం నుండి కాకుండా పరిసర ప్రాంత లా నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో ఆలయాలు కిటకిటలాడాయి, ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆయా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి రాచకొండ రామకోటేశ్వరరావు కొణతం చిన్న వెంకటరెడ్డి నాగల శ్రీధర్, కే సూరిబాబు, కొణతం రామ్ రెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, కొనతం కృష్ణారెడ్డి, భువనగిరి అంజయ్య, వెంపటి హరి, జనార్ధన్ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కట్టా వెంకటరెడ్డి, కంది బండ శ్రీనివాసరావు, గుంటూరు శీను, గుంటూరు మధు, తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో సెంట్రల్ లైట్లు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జాన్ పహాడ్ రోడ్డులో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి మంజూరైన 41.25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను శుక్రవారం రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఎస్ ఈ ఎస్ వెంకటేశ్వర్లు, డి.ఇ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ఏఈఈ స్వాతి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ పారేపల్లి శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చలసాని శ్రీనివాసరావు, రాచకొండ అజయ్, పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు, బాదె నాగరాజు పాల్గొన్నారు

## ఫణిగిరి గట్టు కాలనీ బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ పట్టణం లోని రాజీవ్ చౌక్ నుండి ఫణిగిరి గట్టు రామస్వామి గుట్ట ఐటిఐ కాలేజీ వరకు 6.5 కోట్లతో నిర్మించనున్న 4.5 కి మీ ల వరకు నిర్మించే డబుల్ బీటీ రోడ్డు పనుల కు రాష్ట్ర నీటిపారుదల, పౌరసర ఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఫణిగిరి గట్టు వద్ద 2160 గృహా ల హౌసింగ్ కాలనీ ప్రారం భం అయితే ఈ రహదారి రద్దీగా మారుతుందని తెలిపారు. అందుకే భవిష్యత్తు అవసరాల ను దృష్టిలో ఉంచుకొని రహదారి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. హౌజింగ్ కాలనిలో అంత ర్గత సిసి రోడ్డుతో పాటు మొత్తం డబల్ బి టి రోడ్డు నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మం లో ఆర్డీఓ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షుడు తన్నీరు మల్లికా ర్జునరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగ న్న గౌడ్, అరుణ్ కుమార్ దేశ్ము ఖ్, అట్లూరి హరిబాబు, జక్కుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు, అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు డి ఐ ఈ ఓ భాను నాయక్ అన్నారు, ఆయనశుక్రవారం నేరడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు తెలిసి తెలియని వయసు రీత్యా వారికి అన్ని విషయాలపై అవగాహన ఉండేలా తీర్చిదిద్దాలని. అధ్యాపకులు పాఠాలు బోధిస్తే తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలకు మంచి చెడులు బోధించి క్రమశిక్షణ గల విద్యార్థిలుగా తీర్చిదిద్దాలని అన్నారు, ప్రభుత్వ కళాశాలలో నే నాణ్యమైన విద్య బోధిస్తారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాలా, క్లాటు ద్వారా డిజిటల్ క్లాసులు బోధిస్తూ ఇంకా మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. దీని విద్యార్థులు అందిపుచ్చుకొని అత్యున్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ సిస్టాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో హాజరు నమోదు చేస్తారని చెప్పారు. రాబోయే రోజుల్లో పరీక్ష ఫీజు చెల్లించాలంటే తప్పనిసరిగా 70 శాతం అటెండెన్స్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ, అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు కేఎల్ఎన్ రావు ప్రణతి, శ్రీనివాసులు, వెంకన్న, నరసింహ చారి, నరేందర్, అంజయ్య, సునీత, గణేష్, ప్రసాద్, వీరు నాయక్, అపర్ణ, వీరేష్ లైబ్రేరియన్ జానకిరామ్ రెడ్డి, ఆఫీస్ స్టాఫ్ అన్వేష్ సుశాంత్ జాన్ ఆఫ్ ఖాన్ దుర్గయ్య బేగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కు దరఖాస్తుచేసుకుని, ఆయా వృత్తులకు శిక్షణ తీసుకున్న వారికి టూల్ కిట్లను శుక్రవారంపంపిణీ చేశారు, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలను విశ్వకర్మ యోజన కోసం కేటాయించి సుమారు 30 లక్షల మందికి మొదటి విడతగా అందజేశారని, ప్రతి లబ్ధిదారునికి శిక్షణ సమయంలో రోజుకు 500 రూపాయల స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, ఐదు శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం 15 వేల రూపాయల ఆయా వృత్తికి సంబంధించిన పనిముట్లని ఇవ్వడం జరిగిందని తెలిపారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, సెప్టెంబర్ 26 ,ప్రభాతవార్త:**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ గోదాముల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యమును నిల్వ చేసుకోవడానికి 38.5 లక్షలతో గోదాముల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు.ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు.పిఏసిఎస్ కు డిసిసిబి చైర్మన్ తో మాట్లాడి 50 లక్షలరూపాయలు విడుదల చేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని అన్నారు.రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,తహసిల్దార్ దేశ్యా నాయక్,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి ,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్



డొంకని వెంకటేష్‌యాదవ్,ఓబీసీసెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరూప్పల ఐలయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్,పనగట్ల సుదర్శన్ గౌడ్,ఓబిసి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్,యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు,పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, డైరెక్టర్లు చెక్కల మల్లేశం,జల్ల వెంకటేష్, దుంబాల రామచంద్రయ్య, పోరెడ్డి మాధవి లత,గిద్దె అండమ్మ,చింతపండు చంద్రమౌళి,భూక్య నర్సింలు, దాసరి నర్సింలు,బానోతు బిచ్చ, వేముల లక్ష్మీ నరసయ్య, సీఈవోలు నార రమేష్, బొరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయకులు అడ్వకేట్ పడాల శ్రీనివాస్, ఎలగల వెంకటేశం, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# అరుదైన పూజించ తగ్గ షమీముక్కను నాటాలి

### మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
అరుదైన, పూజించదగిన మొక్కితే చాలు విజయీభవ పూజించదగిన అంటూ ఆశీర్వదించే శమీ (జమ్మి) వృక్షం క్రమంగా అంతరించిపోతోందని అందుకే తాము ఊరు ఊరుకో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమం చేపట్టామని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయ పరిధిలో శుక్రవారం హరితసేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ ముఖ్యర్ల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొంగిడి సునిత జమ్మి మొక్కను నాటి.. అందరూ కూడా జమ్మి మొక్కను నాటాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ తెలంగాణరాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పా లనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు.వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తిపూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లను తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించి పోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో



ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు - గుడి గుడికో జమ్మిచెట్టు నినాదాన్ని జోగినపల్లి సంతోష్ కుమార్ తీసుకు న్నందుకు అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో హరిత సేన మహిళా విభాగం అధ్యక్షులు మాధురి వెంకటేష్,హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్,చేప్యాల రాజేశ్వర్‌రావు హరితసేన,ఆకుల గణేష్, శరశి రాజేష్,హరిబాబు,నవీన్,వెంకటేష్,మచ్చ భరత్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్,మాజీ జెడ్పీటీసీ కర్రె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మోటకొండూర్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**
మోటకొండూర్ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.శుక్రవారం మోట కొండూరు మండలంలోని తేర్యాలగ్రామంలో కంచర్ల సత్తెమ్మ, మోటకొండూర్ మండల కేంద్రంలో బుగ్గ సుశీల సత్యనారాయణ ల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నూతన గృహప్రవేశం చేసిన లబ్ధి దారులకు గొర్రె పోట్టేలు,పట్టు వస్త్రాలు అందించామని తెలిపారు.విడుతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.మండలంలో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లు ఏ ఏ దశలలో ఎన్ని ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తేర్యాల వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేర్లు చెప్పి బయటకి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, ఇసుక తరలింపు ఆపాలని తేర్యాల రైతులు నంద్యాల ఇస్తారి, యాదయ్య తదితరులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు తెలుపగా బయటికి అక్రమంగా తరలిస్తే కఠిన



చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు.అనంతరం అనంతరం అంజనేయ స్వామి దేవాలయం ఆవర ణలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టిం చిన దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పి డి విజయ్ సింగ్,డి ఈ శ్రీరాములు, తాసిల్దార్ నాగదివ్య, సి ఐ శంకర్ గౌడ్,ఎంపిడిఓ ఇందిర, ఎస్సై అశోక్,ఎ ఈ రవిచంద్ర,ఎం పీ ఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,జి పి ఓ మహేష్,ఎ ఎం సి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మండల



వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంతం మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,భూమండ్ల శ్రీనివాస్,బాల్ద వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్,బోయిని ఝాన్సీ,జూకంటి మధు, పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, రేగు శ్రీనివాస్,బాల్ధ రామకృష్ణ,చంద్రశేఖర్,సామ భూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, తేర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల బాలరాజు,మెట్టు పద్మారెడ్డి,భూరెడ్డి సుధాకర్ రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్, భూమండ్ల ఇస్తారి,తదితరులు పాల్గొన్నారు.

---

# చాడ పల్లె దవాఖాన కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### అందుబాటులో లేని వైద్య సిబ్బంది

**మోటకొండూర్ ,సెప్టెంబర్ 26 ,ప్రభాతవార్త:**
మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామంలో పల్లె దవాఖాన ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.దవాఖాన వైద్య సిబ్బంది లేకపోవడంతో వైద్య అధికారులకు ఫోన్‌చేసి అడగగా మీటింగుకు వెళ్లినట్లు అధికారలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లెల్లో పల్లె దుకాణాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు వైద్యం అందించాలని తెలిపారు. గ్రామంలో ఏమైనా విషజ్వరాలు ఉన్నాయా ఉంటే వాటిని గుర్తించి జిల్లా ఆసుపత్రికి తరలించాలి అన్నారు.ఆశ వర్కర్లు గర్భిణి స్త్రీలతో మాట్లడుతూ వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ ఉండాలన్నారు.జిల్లా లో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య



సిబ్బంది అందుబాటులో ఉండాలి అన్నారు.దవాఖాన కి వచ్చే రోగులను మెరుగైన వైద్యం అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

## యాదగిరి గుట్ట వార్త

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



మోటకొండూర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలం లోని చాడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో మొత్తం ఇందిర మ్మ ఇండ్లు ఎన్ని మంజూరు అయ్యాయని అందులో ఎన్నిఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని.అవి ఏఏ దశల్లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాలు పూర్తి అయినంత వరకు బిల్లులు పడుతున్నాయా మీరు రెగ్యులర్ గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను పరిశీలిస్తున్నారా అని పంచాయతీ కార్యదర్శిని , ఏఈ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.చాడ గ్రామంలో 30 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు 29 ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణ దశలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.గ్రామంలో లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన ఇంటిని కలెక్టర్ పరిశీలించారు ఇప్పటి వరకు ఫస్ట్ బిల్లు పడిందా అని లబ్ధిదారున్ని కలెక్టర్ అడిగారు.లెంటల్ లెవల్ పనిపూర్తి అయింది కదా ఫోటో తీశార అని అడిగారు.ఈ బిల్లు కూడా వచ్చేవారం మీ అకౌంట్‌లలోడబ్బులు పడుతుందని , మిగతా పని కూడా పూర్తి చేసి త్వరలో గృహ ప్రవేశం చేసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవిచంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలి

**ఆలేరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**




తెలంగాణ తల్లి వీరనారి రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలని ఆలేరు రజక సంఘం పట్టణ అధ్యక్షులు వడ్డేమాన్ నరేందర్ అన్నారు.చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు పురస్కరించుకొని,శుక్రవారం పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దొరల గడీల పాలనను ఎదిరించి భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం మరియు రజాకార్ల తో పోరాడిన గొప్పయోధురాలు చాకలి ఐలమ్మ. వారి ఆశయాలను నేటి తరం తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రజకసంఘం ప్రధానకార్యదర్శి ఆలేటి అజయ్,ఉపాధ్యక్షులు తునికి గణేష్, ఆలేటి రవి,భాస్కర్,పాండు,బాలకిషన్ ,వడ్డేమాన్ వెంకటేష్,ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్, వడ్డేమాన్ బాల రాజు,ఆలేటి నరసింహ, గడసంతుల మధు,ఆలేటి సంతోష్,మల్లేష్, స్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి

*తిరుమలగిరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త.*

తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాన్ని మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువత్నర ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలంలో ముద్రించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జరిపోతుల శోభారాణి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, టిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న ఉపాధ్యక్షులు ఒడపల్లి సోమనసయ్య ప్రధాన కార్యదర్శి పులిమామిడి వెంకన్న కోశాధికారి పోరెళ్ల వెంకన్న,గౌరవాధ్యక్షులు అమరగంటి నరసయ్య, పులిమామిడి మల్లయ్య, పులిమామిడి యాకయ్య, పోరెళ్ల లక్ష్మయ్య,పులిమామిడి బిక్షం, నలుగురి రమేష్, అమన గంటి యాదగిరి, పులిమామిడి నరేష్, అమనగంటి కృష్ణా, అమనగంటి బలరాం,పులిమామిడి యాకయ్య, వడ్లకొండ గంగాధర్, అమనగంటి సత్యం,పులిమామిడి, మహేష్, పరశురాములు, బీసీ సంఘం నాయకులు రాంబాబు, బిజెపి నాయకులు మేడబోయిన యాదగిరి, చేను శ్రీనివాస్, బత్తుల శీను,వంగర బ్రహ్మం, గిలకత్తుల రామ్, చింతకింది సోమనారాయణ, శోభ మేడం విజయ్ కుమార్, నాతి వీరమల్లు, మంచిల్ల మహేందర్,నాగు వెంకన్న బూర్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగాతల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం

*తిరుమలగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ కమిషనర్ కృష్ణాఆదిత్య ఆదేశానుసారం శుక్రవారం నాడు తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ మృత్యుంజయ్ అధ్యక్షతన నిర్వహించారు ప్రిన్సిపల్ మృత్యుంజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ ద్వారా నిర్వహిస్తున్న ఈ తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం గొప్ప ఆలోచన అని మరియు ఇటువంటి సమావేశాల ద్వారా తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు విద్యార్థుల యొక్క నడవడిక, క్రమశిక్షణ గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుందని, తల్లితండ్రులు కూడా తమ పిల్లల యందు దృష్టి సారించి చదువు పట్ల ఆసక్తి పెంచి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా మా పిల్లల యొక్క విద్యా పురోగతి గురించి మాకు అవగాహన రావడం జరిగింది అని మరియు కళాశాలలో అధ్యాపకుల పాత్రతో పాటుగా మా పాత్ర కూడా ముఖ్యమని తెలుసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు దామెర శ్రీనివాస్ సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు బాల్త శ్రీనివాస్ సీనియర్ తెలుగు అధ్యాపకులు గుండగాని శ్రీనివాస్ అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## దుర్గామాత పూజలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

*తిరుమలగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవా*

ద్దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు అందజేశారు తెలంగాణ రాష్ట్రంలో కరువు, కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని దుర్గమాతను వేడుకున్నారు. ప్రతీ ఒక్కరిపై అమ్మవారి కరుణ, కృపా ఉండాలని... ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బర్లఎంకన్న నవరత్న రెడ్డి చంద్రమొగిలి పనికిరా యాదగిరి కందుకూరి బాబు నాని శ్రీనివాస్ అర్చకులు కిరణ్ శర్మ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి దేవిగా ప్రజలకు దర్శనమిచ్చారు

*తిరుమలగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త.*

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవవ రోజు శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు మహాలక్ష్మి ్మ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భాస్కర్ చర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి ్మ దేవిగా అలంకరించి అమ్మవారికి మహిళలు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ మహిళలు కమిటీ నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త.*

తెలంగాణ సాయిధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు తిరుమలగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ బి హరి ప్రసాద్ ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నిజాం రజాకాలను ఎదిరించిన మహోన్నత ధైర్యశాలి అని ఆమె జీవిత చరిత్రను నేటి యువకులు తెలుసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు జాజిరెడ్డి సుజిత్ రెడ్డి అశోక్ అనిత సుభద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

## మున్సిపాలిటీలో ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు.

*తిరుమలగిరి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త.*

తిరుమలగిరి పురపాలక సంఘంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



చాకలి ఐలమ్మ చిత్రపటనికి మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ పూల మాలలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శోభారాణి సోమయ్య యాదగిరి అఖిల రాములు సంపత్ నికిత పరశురాం మరియు వార్డు ఆఫీసర్స్,బిల్ కలెక్టర్లు , ఆర్.పి లు తదితరులు పాల్గొనారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి. సెప్టెంబర్ 26. ప్రభాతవా*

రైతులకు వ్యవసాయ అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ ప్రధానమైనది అని పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ ద్వారా పశువులకు వివిధ రకాలైన వైద్య సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరానికి హాజరై మాట్లాడారు. తాము ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం ద్వారా పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పెరగడానికి పశువులకు ఎదకు రావడానికి కావలసిన మందులు ఇవ్వడం అలాగే కృత్రిమ గర్భధారణ తదితర వైద్య సౌకర్యాలను అందజేయడం జరిగిందని అన్నారు. పాడి పరిశ్రమతో రైతులకు ఆర్థికంగా ఆదాయం సమకూర్తుందని పాడి ఉన్న ఇంట పసిడి ఉండను మాట పూర్వకాలం నుండి వస్తుందని అన్నారు. ప్రతి రైతు పాడి గేదెలు కలిగి ఉంటే కొంతమేర ఆర్థికంగా నిలదుక్కుకోవచ్చు అని అన్నారు. ప్రస్తుత తరుణంలో పాల ఉత్పత్తి తగ్గిందని రైతులు పాడి గేదెలను కలిగి ఉంటే ఆదాయం బాగా వస్తుందని అన్నారు. పాడిపశువుల ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పశువుల వైద్యం కోసం తాము నిర్వహించిన శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 56 పశువులకు చర్మవ్యాధి నివారణకు గాను టీకాలు ఇవ్వడం జరిగిందని అలాగే 32 ఎదకురానికి పశువులకు మందులు ఇవ్వడం జరిగిందని 56 పశువులకు పాల ఉత్పత్తి పెరగడానికి మినరల్ మిక్చర్ మరియు క్యాల్షియం టానికులు ఇవ్వడం జరిగిందని 32 దూడలకు నట్టాల నివారణ మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే పశువైద్య ఆరోగ్యశాఖ పశు వైద్యశాలలో ఆడ దూడలు పుట్టడానికి వీర్యం అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ సురేష్ జిల్లా పశు వైద్య కార్యాలయం సంచాలకులు డాక్టర్ వెంకన్న తుంగతుర్తి పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మార్కెట్ డైరెక్టర్లు బండారు దయాకర్. బానోతు శీను. పశు వైద్య సిబ్బంది రాజశేఖర్ రవి. నరేష్. గోపాలమిత్రులు శ్రీనివాస్ రెడ్డి శ్రీను లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద అంచున కుర్రారం చెరువు అలుగు

### పరిశీలించి తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టిన డిఈ రూప్లా

**రాజపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



రాజపేట మండలంలోని అతిపెద్ద చెరువు కుర్రారం అలుగు అంచనా పరిస్థితి ప్రమాదకరంగా తయారైంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెరువు నుండి అలుగు పారుతుండడంతో అలుగు చివరలో సుమారు 120 మీటర్ల పొడవుతో మట్టి పూర్తిగా తేలిపై మరింత కోతకు గురై చెరువులోని నీరు పూర్తిగా కిందకు పోయే పరిస్థితి,అలుగుధ్వంసం జరిగేస్థితి నెల కొంది.ఈ విషయాన్ని గమనించిన కుర్రారం గ్రామస్తులు రైతులు శుక్రవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు.సంబంధిత డీఈ రూప్ ల నాయక్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న డిఈ రూపులా నాయక్ పరిస్థితిని పరిశీలించి తాత్కాలికంగా రింగుబండ్ ఏర్పాటు చేశారు. జాల సమీపంలో పెద్ద గొయ్యి



ఏర్పడడం పరిశీలించారు. చెరువులోకి ప్రవాహం ఎక్కువగా వస్తే అలుగుకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుతం చెరువు నీటితో నిండి ఉండడం వల్ల ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేదని డిఇ చెప్పారు. అలుగు చివరన ఉన్న పరిస్థితి చక్క దిద్దేందుకు గతంలో 90 మీటర్ల రిపేరు పనులకు ప్రతిపాదనలు పంపగా ప్రస్తుతం 120 మీటర్లకు సుమారు మూడు కోట్ల రూపాయలు మంజూరి కోసం సిఈ కి ప్రతిపాదనలు పంపినట్టు ఐబీడీఈ రుప్ల నాయక్ చెప్పారు. కింది భాగంలోని రైతులు నివాసితులు గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెప్పారు.

---

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**రాజాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం శుక్రవారం రాజపేట మండలంలో పలువురు నిర్వహించారు.రజకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీ డిఓకె నాగవేణి,ఏ కిషన్ ల, ఇన్నారెడ్డి,కార్యాలయ సిబ్బంది,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. రాజాపేట రజకసంఘం అధ్యక్షులు ఐరేని అంజయ్య అధ్యక్షతన మహాత్మగాంధీ కూడలిలో ఐలమ్మ జయంతిని రజకసంఘం తరపున చేయగా ఈ కార్యక్రమం లో రాజాపేట మండల రజక సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, సంగం మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడు, జూపల్లి ప్రవీణ్, వరిమడ్ల



కనకయ్య,ఎస్ నాని, ఐరన్ పరశురాం, సంగం ఆంజనేయులు, కుమార్, కోయ లక్ష్మినరసి, బూరుగు శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిదె వీరేశం,చింతల దాసు,కోపరేటివ్ బ్యాంక్‌వైస్ చైర్మన్ కాకాల ఉపేందర్, బొంగోని ఉప్పలయ్య లున్నారు.రఘునాథపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, పాల సంఘం మాజీ చైర్మన్ వడ్లకొండ రమేష్, వడ్లకొండ నారాయణ, కృష్ణ, శేఖర్, బాలస్వామి,రాజు తదితరులున్నారు.

---

## నిరు పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యం

**మునగాల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాధ్యమవుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి తండా లో ఒకటో వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లో పేదలకు సొంతింటి కల నెరవేరబోతుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ నిబంధన మేరకు గృహ నిర్మాణాన్ని నిర్మించు కోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరిని ఆర్థిక అభివృద్ధి చెందేలా చూస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొలిశెట్టి రాంబాయిమ్మ.మాలోత్ మహేష్ నాయక్.జిల్లేపల్లి శ్రీను జిల్లేపల్లి. అక్కమ్మ,వట్యాల.సైదులు,మాతంగి బసవయ్య సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు. భూక్య. బిక్షం ,మాలోత్. బాలు, వీరన్న మాలోత్. గన్యా ,వాంకుడోత్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

## యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

**ఆలేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.శుక్రవారం ఆలేరు మున్సిపల్ కేంద్రం లో నూతన మదీనా చికెన్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా యజమాని గోరెమియా మాట్లాడుతూ. స్థానికులకు నాణ్యమైన మాంసము అందుబాటులో ఉంటుందని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వస్పరి శంకరయ్య,పుట్ట మల్లేష్ గౌడ్,మొరిగాడి వెంకటేష్,పోరెడ్డి శ్రీనివాస్, పంతం కృష్ణ, బేతి రాములు,జింకల రామకృష్ణ యాదవ్,పత్తి వెంకటేష్,పాశికంటి శ్రీనివాస్,సారాబు సంతోష్,కొలుపుల హరినాథ్,జల్లి నర్సింహులు,బీజని మధు,ఆలేటి అజయ్, బాలకిషన్, తునికి గణేష్, ఎండీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

---

## పత్తి రైతులకు అవగాహన

**రాజాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

రాజపేట మండలంలోని కొత్తజాల గ్రామంలో శుక్రవారం పత్తి రైతులు పాటించవలసిన పద్ధతుల గురించి మారి సంస్థ ఆధ్వర్యంలో పత్తి రైతులకు, కూలీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు 60 రోజుల వరకు ఎలాంటి రసాయనిక మందులు వాడరాదని, మనం సహజంగా తయారి చేసిన వావిలాల కషాయాలని తయారు చేసుకొని పిచికారి చేయడం వలన పచ్చదోమ, పేనుబంక,తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగులు నశిస్తాయని తెలిపారు. అలాగే అగ్నిస్త్రం వాడకంపై వివరించి వావిలాకు కశాయాలను తయారి చేసి చూపించారు. పత్తిలో వచ్చే గులాబి రంగు పురుగును నివారించడానికి రైతులు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని అలాగే అంతర పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు.ఎర పంటలుగా బంతి,ఆముదం వేసుకోవడం ద్వారా పంట



దిగుబడినీ పెంచుకోవచ్చని వివరించారు. పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించడం ద్వారా అధిక దిగుబడిని సాధించవచ్చునీ , రసాయనాల పిచికారి సమయంలో ఖచ్చితంగా పి.పి. ఈ. వాడాలని మహిళలు వ్యవసాయ రంగంతోపాటు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని, 14 సంవత్సరాల లోపు పిల్లలు ఎలాంటి పనులు చేయించొద్దని రైతులకు మారి సంస్థ వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మారీ సంస్థ ఫీల్డ్ ఫెసిలియేటర్లు రైతులు పాల్గొన్నారు.

---

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలేరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న జిఎస్టీ తగ్గింపు సవరణ నిర్ణయానికి దేశ ప్రజలకు దసరా-దీపావళి కానుకగా మారిందని జీఎస్టీ ప్రచార అభినయ్ జిల్లా కో కన్వీనర్ ఐడియా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలో బీజేపీ పార్టీ కార్యాలయం లో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 370 వస్తువులపై జిఎస్టీ తగ్గింపు రావడంతో నిత్యవసర సరుకుల ధరలు తగ్గాయి. ఈ నిర్ణయం సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించడమే కాకుండా దేశ ఆర్థిక ప్రగతి వేగంగా సాగేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రతినిధి బందేల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగాల వెంకటేష్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సంపత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మిగా కనకదుర్గ అమ్మవారు

**రాజపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో దేవి నవరాత్రులలో భాగంగా శుక్రవారం 5వ రోజు మహాలక్ష్మి అవతారం లో అమ్మవారిని పూజించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ అలివేణి దంపతులు,దుర్గాభవాని మాలధారణ భక్తులు గణపురం శ్రీకాంత్,గుజ్జుక సందీప్,మాటూరి వివేకానంద,చాడ.బంగారం,చిదారపు భరత్,గుంటి మణి, భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి నిత్యం కళాశాలకు హాజరై ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకునేందుకు తల్లిదండ్రులు సహకరించాలని నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్ సమావేశంలో అధ్యక్షత వహించి మాట్లాడారు. కళాశాలలో ఉన్న వసతులు బోధన బోధనేతర సిబ్బంది అర్హత విద్యార్థులకు నిత్యం నిర్వహిస్తున్నటువంటి తరగతులు పోటీ పరీక్షలు సంసిద్ధత కళాశాలలో విద్యార్థుల నమోదు ఏడాది సాధించిన ఉత్తీర్ణతను సమావేశంలో వివరించారు. కళాశాలకు సంబంధించిన వివరాలను అధ్యాపకులు జాన్ పాషా, శ్రీధర్, మహేష్, కృష్ణ ,ఈశ్వర్, కొల్లు శ్రీనివాస్, డి శ్రీనివాసరావు, ఆర్ సుజాత సమావేశంలో వివరించారు. కళాశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులు తరగతులకు హాజరు కావాలన్నారు. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి ఫలితాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు.ఈ కళాశాలలో విద్యనభ్యసించి పలు ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులు సమావేశంలో మాట్లాడారు .వారిని కళాశాల పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు ,ఉపేందర్ ,వెంకటేశ్వరరావు, రజిత, తేజశ్రీ, రవివర్మ ,కాటమరాజు, వీరన్న, మదర్, ధనుంజయ ,నగేష్ ,హేమలత, నాగరాణి ,శైలజ, మనీ, బి. సుజాత ,వెంకటేశ్వర్లు ,నాగరాజు పాల్గొన్నారు.

## మిత్రపక్షాలను మరిచిన కాంగ్రెస్ పార్టీ

*గరిడేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*



ఎన్నికల ముందు మిత్రపక్షంగా కొనసాగిన సిపిఐ పార్టీని అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు చేసే సమయంలో మిత్ర పక్షాన్ని మర్చిపోవడం సరైనది కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ అభివృద్ధిలో పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వచ్చిన సమయంలో మిత్రపక్షమైన సీపీఐ పార్టీకి కనీస సమాచారం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల ముందు ఓట్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని సిపిఐ తో మిత్రపక్షంగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సమయంలో మిత్రపక్ష నాయకుల్ని విస్మరించడం సరైనది కాదన్నారు. 2001 సంవత్సరం నుంచి రాష్ట్రంలో అధికారులు ఉన్న లేకున్నా గానుగబండ గ్రామంలో సిపిఐ పార్టీ కాంగ్రెస్తో కలిసి మిత్రపక్షంగా పనిచేస్తున్నాయని, అధికారం కోసం కాకుండా స్నేహానికి సిపిఐ కట్టుబడి ఉన్నదని ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న రోజులలో కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో ఉత్తంకుమార్ రెడ్డి కల్మలచెరువు గ్రామం నుంచి దానిగుబండ గ్రామానికి వస్తున్న సందర్భంలో కల్మలచెరువు గ్రామ శివారు నుంచి వందలాదిమంది సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలు పట్టుకొని గానుగుబండ గ్రామానికి ఊరేగింపుగా తీసుకురావడం అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ఎంపీటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచేందుకు సిపిఐ కృషి చేసిందని తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో సిపిఐ పార్టీ కూడా ఓట్లు వేసి ఆయన విజయానికి సహకరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మిత్రపక్షంగా కొనసాగుతూ రాజకీయంగా అన్ని విషయాల్లో కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తూ ఉన్న తమ పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. మండలంలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా కొనసాగుతున్న సిపిఐ పార్టీ ని నేడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పై కనీస సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

## ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టాలి



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకుబండ్ పై తెలంగాణ పోరాట యోధురా లు చాకలి ఐలమ్మ విగ్రహం ప్రభుత్వం అధికారికంగా ఏర్పా టు చేయాలని పట్టణ లాండ్రీ షాప్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ సాయుధ పోరా ట నారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విస్నూర్ దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం పోరాడిన దీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హైదరాబాదులోని కోఠీ లో ఉన్న మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం సంతోష దాయకమని అదేవిధంగా ఐల మ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసి తెలంగాణ ఉద్యమ స్పూర్తి కి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమం లో లాండ్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు వడ్లారపు శ్రీనివాస్, అల్వాల ఉపేందర్ ఇందిరాల రాంబాబు, అల్వాల అంజి, రావు లపాటి శ్రీనివాస్, ఇందిరాల పిచ్చ య్య చిక్కుళ్ళ తిరపయ్య, చెరు కు రామారావు ఆళ్ల నాగేశ్వరరా వు, పూసపాటి నరసింహారావు, ఇందిరాల రాకేష్, రేపాకుల గురు మూర్తి, చిలకరాజు శంకర్, చిలక రాజు సైదులు ఇందిరాల నరేష్ పాల్గొన్నారు

## అన్నపూర్ణ దేవి గా కనకదుర్గ అమ్మవారు..

*హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 26 , ప్రభాతవార్త :*

బూరుగడ్డ లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఉత్సవాలల్లో బాగంగా శుక్రవారం అన్నపూర్ణ దేవి గా అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు . ఆలయ ఛైర్మన్ బత్తిని వెంకన్న ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ లు ప్రారంభించారు . కార్యక్రమంలో వేణుగోపాల స్వామి గుడి ఛైర్మన్ యరగాని గురవయ్య, ఆలయ ఈవో లక్ష్మణరావు, యరగాని బిక్షం, యరగాని నరసింహారావు, యరగాని సైదులు, యరగాని మట్టపల్లి, మాజీ సర్పంచ్ షేక్ సలీమా, గువ్వల వీరయ్య, యరగాని కిరణ్ ,గువ్వల ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు .

## విద్యార్థుల చదువుపై తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ అన్నారు. పట్ట ణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం మెగా పేరెం ట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించా రు. దసరా సెలవుల తో పాటు ప్రతిరోజు తల్లిదండ్రు లు ఇంటిద గ్గర సమయాన్ని విద్యార్థుల కోసం కేటాయించి వారిని మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా చూడా లన్నారు. ఇంటర్ చదువులో పేరెంట్స్ టీచర్స్ విద్యార్థుల ది ట్రయాంగిల్ పాత్ర అని పేర్కొ న్నారు. సమిష్టి కృషి తోనే మంచి ఫలితాలు సాధ్య మని అన్నారు. వసతి గృహాలు దూరంగా ఉండ టం వలన అమ్మాయిలు కొంత ఇబ్బందులు పడుతున్నారని కానీ కష్టాలను తట్టుకొని రాణిస్తే నే విజయాలు సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ప్రతి క్లాస్ టీచర్ తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సమావేశమై విద్యార్థుల బలాలు, బలహీనతలను, మార్కులు, అటెండెన్స్ క్రమశిక్షణ గూర్చి చర్చించారు. అనంతరం అధ్యాపక బృందం, విద్యార్థులు బతుక మ్మ ఉత్సవాలను నిర్వ హించారు ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, కళాశాల అధ్యాపకులు బ్రహ్మా చారి శ్రీనివాస్ రెడ్డి నరసింహా రా వు, నరసింహరాజు, నాగుల్ మీ రా, రమేష్ రమణారెడ్డి, రవి బాబు శోభారాణి ఉపేంద్ర మహే ష్ తేజ సూరారెడ్డి హరుణ జ్యో తి, రామ్మూర్తి, స్టూడెంట్ కౌన్సి లర్ గ్రంథ పాలకులు శ్రీకాంత్ తిరుమలరావు నాగమణి లు పాల్గొన్నారు

## కార్మికులు ప్రతి ఒక్కరూ భీమా సౌకర్యం కలిగి ఉండాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త :*


మున్సిపల్ కార్మికులు సిబ్బంది ప్రతి ఒక్కరూ మెడికల్, జీవిత బీమా సౌకర్యాన్ని కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ



కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్ర సురక్ష షీవిర్ కార్యక్రమంలో భాగంగా ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తో సిబ్బంది కార్మికులకు ప్రత్యేక భీమా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యని మెరుగుపరిచే సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్త అవసరం అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలకు ఆసరాగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యాన్ని పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరీగా అశోక్, మున్సిపాలిటీల అన్ని విభాగాల అధిపతులు, సిఎల్ఆర్పిలు, వాటర్ ఎలక్ట్రిషన్, శానిటరీ సిబ్బంది, జూనియర్ సీనియర్ అసిస్టెంట్లు మున్సిపల్ జవాన్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అమ్మవారికి వైభవంగా అభిషేకములు హోమములు

*మేళ్ళచెర్వు సెప్టెంబరు26 ప్రభాత వా*



స్థానిక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం దసరా నవరాత్రులు ఉత్సవములు 5 వ రోజు అమ్మవారు శ్రీ మహా లక్షి ్మ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. పంచామృత అభిషేకములు, సామూహిక కుంకు మార్చనలు, మంగళహారతులు, సప్త మాతంగి రాజశ్యామల మహావిద్యా హోమములు అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, దైవనామస్మరణ భజనలు వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్టకామేశ్వర సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రియనగర్ లో శ్రీకోదండ రామాయలంలో మండలంలోని అన్ని గ్రామాలలో 5వ రోజు దసరా నవరాత్రుల ఉత్సవములు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, లలితా ఉపాసకులు యావాకిళ్ళ భానుకిరణ్ శర్మ, విద్యా ఉపాసకులు వీణాసాయి శ్రీనివాసా వెంకటరామశర్మ, కొంకపాక శివవిష్ణు వర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు మోహనకృష్ణమాచారల్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్య, మారేపల్లి పవన కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోవిందపురం బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : హుజూర్ నగర్ పట్టణంలోని 8,9 వార్డుల పరిధిలో గల గోవిందపురం వెళ్లే రహదారిలో రెండు కోట్లతో నిర్మించిన బ్రిడ్జి ని శుక్రవారం పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర చెరువు నుంచి చిన్నపాటి వర్షానికి దిగువన నీళ్లు వచ్చిన ప్పుడు గతంలో ఉన్న బ్రిడ్జి నీట మునిగి రాకపోక లకు తరచూ ఇబ్బందిగా మారుతుండడంతో ఈ ప్రాంత వాసులకు రైతులకు మెరుగైన రవాణా కోసం చక్కటి బ్రిడ్జిని నిర్మించి ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, ఎండి అజీజ్ పాషా, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఎరగాని నాగన్న గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్, సిహెచ్ సౌజన్య, ఇటిమల్ల బెంజిమెన్, దాసరి పున్నయ్య, పాశం కోట మ్మ, బొడ్డు గోవిందరావు, మేళ్ల చెరువు మొక్కంటి స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే పాలకీడు మండలం సస్యశ్యామలం

*పాలక వీడు సెప్టెంబర్ 26 ప్రభాతవా*



పాలకీడు మండలంలోని జవహర్ జానపహాడు, బెట్టే తండా ఎత్తిపోతల పథకాలుపూర్తి ఐతే మండలం సస్య శ్యామలం అవుతుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు, శుక్రవారంపాలకీడు మండలం అలింగాపురం వద్ద అలింగాపురం నుండి రాఘవాపురం వరకు కోటి రూపాయలతో నిర్మించిన మెటల్ లింక్ రోడ్డు ను ప్రారంభించన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 30 కోట్లతో డబల్ రోడ్డు నిర్మించానని తెలిపారు. గిరిజన సంక్షేమం ద్వారా హుజూర్నగర్ నియోజకవర్గం లో గరిడేపల్లి మండలంలో లక్క్య తండా నుండి కాపుర్య తండా వరకు 60 లక్షలతో, పాలకీడు మండలం లో బాపూజీ తండా నుండి ఆర్ !! బి రోడ్ వరకు 40 లక్షలు, గుండ్లపాడు నుండి దేవలతండా వరకు 3 కోట్లు, మఠంపల్లి మండలం రఘునాథపాలెం నుండి పెదవీడు వరకు 3 కోట్లు రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు అయినట్లు,కోదాడ నియోజకవర్గంలో అనంతగిరి మండల కేంద్రం నుండి బొజ్జగూడెం తండా వరకు 2.3 కోట్లు, మోతే నుండి గోల్ తండా వరకు 4.0 కోట్లు, నడిగూడెం మండలం రామాపురం నుండి ఎక్లాస్ ఖన్ పేట వరకు 3.2 కోట్లు మొత్తం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గలలో గిరిజన ప్రాంతాలలో అంతర్గత రోడ్లు నిర్మించేందుకు మొత్తం 20.3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్ పి టి సి మాలోత్ బుజ్జి మోతిలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లంకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## కమర్షియల్ టాక్సు ఆఫీసరుగా వట్టె రాజశేఖరరెడ్డి

*మేళ్ళచెర్వు సెప్టెంబరు26 ప్రభాత వా*



మండల కేంద్రమైన మేళ్లచెర్వుకు చెందిన వట్టె రాజశేఖరరెడ్డి గ్రూప్1 లో 384వ ర్యాంకు 460 మార్కులు సాధించి కమర్షియల్ టాక్సు ఆఫీసర్ సి.టి.ఓ.గా ఎంపికయ్యారు. తండ్రి చిన్నతనంలో మృతి చెందగా తల్లి పద్మ క్రాఫ్ట్ టీచర్ విద్యావాలంటీర్ విధులు నిర్వహిస్తూ ఇద్దరు కుమారులను కష్టపడి చదివించింది. ఈ సందర్భంగా బంధుమిత్రులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు రాజశేఖరరెడ్డిని అభినందించారు.

## జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల విధులను,సక్రమంగా,బాధ్యతాయుతంగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్.

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

త్వరలో జరుగునున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలోని




సమావేశ మందిరంలో త్వరలో నిర్వహించనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి ఆర్ ఓ,ఏ ఆర్ ఓ ల ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు కీలకంగా, బాధ్యతాయుతంగా ఉంటాయని ప్రజల ఆకాంక్ష, నమ్మకం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని , రిటర్నింగ్ ఆఫీసర్ కు కీలక బాధ్యతలు ఉంటాయని, ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఎలక్షన్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు ఆర్వో బుక్ మైంటైన్ చేయాలని, అప్డేట్ సూచనలను పాటించాలని, ఎన్నికలు చట్టబద్ధమైనందున రూల్ పొజిషన్,పాటించాలని ,అసిస్టెంట్, ఆర్వోలుసైతం,బాధ్యతయుతంగా, ఉండాలనిఅన్నారు.ఆర్వోల సూచనలను ఏ ఆర్ ఓ లకు తెలియచేయాలని ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు కలిసికట్టుగా సమిష్టి కృషితో, బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్,ఈసందర్భంగాఅన్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి అప్పారావు, డిపిఓ యాదగిరి, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి.

### జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు.

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

సిఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో



మిల్లర్లతో, అధికారులతో ఆయన సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సి ఎం ఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అలాగే మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు.వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించవలసిందిగా ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశమునకు డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము , ఏ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,మిల్లర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నూతనకల్... సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త..

తెలంగాణ పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మని అని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వీరమల్ల యాదగిరి మైలారపు ఉప్పలయ్య నెల్లుట్ల మహేష్ వీరమల్ల లింగయ్య పూసపాటి పిచ్చయ్య వీరమల్ల శీను, శ్రీకాంత్ పాల్గొన్నారు

## పోలీస్ రోల్ కాల్ సమయానికి సమర్థవంతంగా నిర్వహించాలి.

బాధితులకు విలువైన సేవలు అందిస్తేనే పోలీస్ శాఖ పై నమ్మకం పెరుగుతుంది.

జిల్లా ఎస్పీ నర్సింహా.

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

పోలీస్ రోల్ కాల్ సమయానికి సమర్థవంతంగా నిర్వహించాలి, బాధితులకు విలువైన సేవలు అందిస్తేనే పోలీస్ శాఖ పై నమ్మకం పెరుగుతుంది అని,జిల్లా ఎస్పీ నర్సింహా అన్నారు. ఆయన శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఉన్న ఫిర్యాదుదారులతో మాట్లాడి పోలీసు సేవల గురించి, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్



ప్రాంగణం పరిశీలించి పిటిషన్ మేనేజ్మెంట్, రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేశారు ఫిర్యాదుదారుల యొక్క వివరాలను పరిశీలించి రికార్డ్స్ ను సక్రమంగా నిర్వహించాలని . విధుల నిర్వహణపై సిబ్బందికి రోల్ క్లారిటీ వచ్చే విధంగా ప్రతిరోజు ఉదయం రోల్ కాల్ సమర్థవంతంగా నిర్వహించాలని విధుల నిర్వహణను శాంతిభద్రత పరిస్థితులను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ కలిసి టీం వర్క్ చేయాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్ఫోర్స్మెంట్ వర్క్, వాహనాల తనిఖీలు ప్రణాళిక ప్రకారం పటిష్టంగా చేయాలని పట్టణ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లకు సూచించారు. కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్ ఉండకుండా పని చేయాలి, పట్టణంలో సమస్యాత్మక ప్రాంతాల, అనుమానాస్పద ప్రదేశాల్లో ఆకస్మిక రైడ్స్ చేయాలని ఆదేశించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పునరుద్దరించడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు రోడ్డు వెంట ఆక్రమించి ఉన్న వ్యాపారులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఎక్కడ కూడా ఆకతాయిలు సంచరించకుండా నిరంతరం నిఘా ఉంచి పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోల్ట్స్, డయల్ 100 సిబ్బంది, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలాలకు త్వరగా చేరుకునేలా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఏడుకొండలు, మహేందరనాథ్, శివతేజ, సురేష్, సిబ్బంది ఉన్నారు

## నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ.

### జిల్లా ఎస్పీ నరసింహ .

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ గారి చిత్ర పటానికి జిల్లా ఎస్పి నరసింహ పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ స్మరించుకోవడం జరిగింది. చాకలి ఐలమ్మ గారు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు, రైతాంగ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత.ఆమెధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్ఎస్ఐ లు



## మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

మూసి ఎగువ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో వరద వస్తున్నందున మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం మూసి ఎగువ నుండి 6500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా, కాలువలు, గేట్లు, కలుపుకొని 6870 క్యూసెక్కు ఔట్ ఫ్లో ఉందని ,మూసి ప్రాజెక్టు మొత్తం సామర్థం 645 అడుగులకు గాను ప్రస్తుతం 643.77 అడుగులు ఉందని కలెక్టర్ తెలిపారు.హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ల నుండి సుమారు 26000 క్యూసెక్కుల నీరు కిందికి వదిలే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని మూసి నదికి శనివారం ఉదయం వరకు ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, అందువల్ల శుక్రవారం రాత్రి నుండే ప్రజలు, ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు . ప్రత్యేకించి పై నుండి ఎక్కువ మొత్తంలో నీటి ప్రవాహం వస్తే భీమారం లో లెవెల్ కాజ్ వే వద్ద రాకపోకలకు సమస్య ఏర్పడుతుందని, ఇబ్బందులు ఏర్పడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఈ లో లెవెల్ కాజ్ వేని దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు .అంతేకాక మూసీ నదిలోకి చేపలు పట్టేందుకు, బట్టలు ఉతికేందుకు, ఈత కొట్టేందుకు, ఎవరువెళ్ళవద్దని,అంతేకాక,లో లెవెల్ కాజ్ వే లు దాటడానికి ప్రయత్నించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మహా లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ మహా లక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం , గోపూజ,అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హోమం, రుద్ర హోమం తో పాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్,ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోకు, తాళ్ళపల్లి రామయ్య దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మ0డ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, చింతా వెంకన్న, నూకా ముత్యాలమ్మ, బ్రాహ్మణుల పల్లి నాగమణి, శోభ,కక్కిరేణి పద్మ, గాయం శ్రీదేవి, పాటి వనజ, కర్నాటి సూర్య కళ,కంచర్ల లీల, యాస లక్ష్మీ, అశోక లక్ష్మి,భక్తులు మనసాని రామమూర్తి,వాసా కృష్ణ, రాచర్ల కమలాకర్, నూక రవిశంకర్, బ్రాహ్మ0డ్లపల్లి శివప్రసాద్, అలంకరణ దాతలు కొత్తా ఆంజనేయులు,మిరియాల పవన్,రేపాల కరుణాకర్ , దేవరశెట్టి సత్యనారాయణ,బత్తుల కౌసల్య, శ్రీకాకో శపు రంగయ్య,తెడ్ల పల్లవి, ముదిరెడ్డి ప్రభావతి , గుడుగుంట్ల శోభ, యా మాపద్మజ,భవాని,శివ పార్వతి,కావ్య, రజని,ఒరుగంటి కనకరత్నం, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.



# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలు అడ్డుకుంటాం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

లంబాడీ గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొల గించే కుట్రలను ఎన్ని పోరాటాలు చేసైనా అడ్డు కుంటామని హైకోర్టు న్యాయవాది భూక్య కృష్ణ నాయక్ అన్నారు. హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ లో ఎల్ హెచ్ పి ఎస్, టీజీఎస్ టి ఎల్ హెచ్ పి ఎస్ లంబా డి విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో సమావేశం శుక్ర వారం నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది భూక్య కృష్ణ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జనాభాలో 37 లక్షల మంది లంబాడీ లు ఓట్లు కలిగి ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చిన లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం వహిస్తు న్న



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లంబాడీల సంక్షేమా న్ని కాంక్షి స్తూ నలభై వేల ఓట్లు కలిగిన లంబాడీలకు ఎమ్మెల్సీ పది ఇచ్చి మంత్రి ని చేయాలని కోరారు. ని యోజకవర్గ లంబాడీలకు కార్పొరేషన్, నామినేటెడ్ కార్పొరేషన్ తో పాటు చైర్మ న్ పదవులు ఇవ్వాలని కోరారు. గుర్రంపోడు భూ పరిరక్షణ సమితి చైర్మన్ న్యాయ వాది ఇస్లావత్ బాలాజీ నాయక్ మాట్లా డుతూ మఠంపల్లి మండ లం లోని లంబాడీలు సేద్యం చేసుకుంటున్న భూములకు తక్షణమే వారికే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి వెంకట్రాం నాయక్ టీజేఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ లు మాట్లాడుతూ బంజారా లను లంబాడీలను ఎస్టీ జాబితాలో తొలగించాలని సుప్రీంకోర్టులో వేసిన పిటీష న్ ను ఉపసంహరించుకో వాలని కోరారు. ఈ విష యం లో తెలంగాణ లోని అన్ని రాజకీయ పార్టీలు లంబాడలకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. త్వరలో లంబాడి ఆత్మగౌరవ సభ కార్యక్రమం ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మా లోతు నాగు నాయక్ నాయ కులు సుమన్ నాయక్, బాలకృష్ణ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకు లు సైదా నాయక్ నరసింహ నాయక్ సామాజిక ఉద్యమ నాయకులు వీసం రాము లు సమ్మిరెడ్డి వెంకట్రెడ్డి ఎల్ ఎస్ ఎఫ్ నాయకులు రవి నాయక్ మనీషా లకుపతి నరసింహ నాయక్ నిరుద్యో గ లంబాడి యువత పాల్గొ న్నారు.

# ప్రజా ప్రభుత్వం తోనే సామాజిక న్యాయం

*హుజూర్‌నగర్ రూరల్ , సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*

ప్రజాప్రభుత్వం తోనే బీసీలకు సామాజికన్యాయం అందుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 135 వ జయంతి సందర్భంగా మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు చెప్పారు. చాకలి ఐలమ్మ నాటి నైజాం ప్రభుత్వంలో భూసంస్కరణల కోసం , భూమి, భుక్తి కోసం, స్వతంత్ర తెలంగాణ కోసం వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆమె పోరాట చరిత్రను విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర గుర్తింపుగా కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి వందల కోట్లతో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి



యూనివర్సిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారి ఇంటింటి సర్వే నిర్వహించి బి సి కులగణన చేసిందని రాష్ట్రంలో 50 శాతం బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం బీసిలకు విద్యలో, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్, శాసనసభలో బిల్లును ఆమోదించి చట్టం చేశామని చెప్పారు. బీసీలకు అన్ని విధాల సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఉత్తమ్ స్పష్టం తెలిపారు. నియోజక వర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇటీవల కురిసిన ఆకలవర్షాలతో బూరుగడ్డ చెరువు తెగినప్పుడు యుద్ధ ప్రతిపాదికన 2.6 కోట్ల వెచ్చించి మరమ్మతులు, స్థానిక దేవాలయ అభివృద్ధికి రూ 80లక్షలు మంజూరు, గ్రామంలో ప్రజల సౌకర్యం కోసం పలు సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. పేదలకు సరైన విద్యా, వైద్య అవకాశాలు కల్పించేందుకు నియోజక కేంద్రంలో 7.5 కోట్లతో జూనియర్ కాలేజ్, 4.5 కోట్లతో డిగ్రీ కాలేజ్ లకు నూతన భవనాలు, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు 6 కోట్లతో ఐటిఐ కాలేజ్, 40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేసి నిర్మించినట్లు మంత్రి తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్, సిటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేదలకు సొంత ఇల్లు ఉండాలని రామస్వామి గుట్ట వద్ద 2120 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు నిర్మించామని, అలాగే తన పై నమ్మకంతో గెలిపిస్తున్న ప్రజలకోసం విద్యా, వైద్యం, సాగునీరు, తాగునీరు లాంటి మౌలిక వసతులు ఏర్పాటుచేసి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్‌కమిటీ చైర్మన్ రాధికా అరుణకుమార్ దేశముఖ్ , గూడెపు శ్రీను , ఈడుపుగంటి సుబ్బారావు , సాముల శివారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

*కారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

కళాశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటంతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఇంటర్ విద్యార్థి డైరెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాల నియమాలను గౌరవించడం, తోపాటు సమయపాలన పాటించడం, క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ అనేది వారి భవిష్యత్తుకు పునాది వంటిదని, దానిని పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని గుర్తుంచుకోవాలన్నారు . తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా తమ పిల్లలను క్రమశిక్షణతో ఉండమని ప్రోత్స హించాలన్నారు. పాఠశాల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షి ంచినప్పుడే మంచి ఫలితాలు





వస్తాయన్నారు. విద్యార్థులు ఆశయంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదివి కళాశాలకు తల్లిదండ్రుతకు మంచి పేరును తీసుకు రావాలని ఆమె సూచించారు..

రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించే క్రమంలో విస్తృతమైన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో 50 లక్షల రూపాయలకు పైగా నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. కళాశాలలో ఉత్తమ ఫలితాల సాధనకై ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ నాన్ అకాడమిక్ అంశాలను చర్చించడం జరిగింది. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పేరెంట్స్ కు అందజేశారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పలు సలహాలు, సూచనలను పేరెంట్స్ నుండి స్వీకరించడం జరిగింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పేరెంట్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు బతుకమ్మ సంబరాలను కూడా తల్లిదండ్రులు విద్యార్థులు ఎమ్మెల్యే అధ్యాపక సిబ్బంది అందరూ హాజరై ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది సుధారాణి కొండపల్లి శేషు ప్రసాద్ వేణు శ్రీనివాస్ రాజ్యలక్ష్మి దుర్గాప్రసాద్ వనిత పార్థసారథి యాకయ్య లక్ష్మీనారాయణ రమా కాసిం రాంబాబు బాబురావు షాజిదా కవిత కృష్ణవేణి యాకూబ్ పాషా సుధీర్ ఆఫీస్ నుంచి మదర్ ఖాసిం వెంకటేశ్వరరావు కావేరి సరస్వతి ఖాదర్

## వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



*గరిడేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం వైద్య శిబిరాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన గైనకాలజీ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ ఎన్ ఎస్ పి ఏ శిబిరాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాల ద్వారా మహిళలు ఏమైనా రుగ్మతలు ఉంటే ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు శక్తివంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయని తెలిపారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని, మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వ్యాక్సిన్ డ్యూ లిస్టు ఇచ్చిన అనంతరమే వ్యాక్సిన్ ఇవ్వాలని తెలిపారు. వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం ను కూడా ఆయన పరిశీలించారు. వ్యాక్సిన్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, డాక్టర్ నరేష్, సూపర్వైజర్లు ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద, ఏఎన్ఎంలు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి కి పదోన్నతి

*హుజూర్‌నగర్ క్రైమ్, సెప్టెంబర్ 26 , ప్రభాతవార్త :*



హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణ చౌహాన్ కు అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రహైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న మరో 45 మంది న్యాయమూర్తులకు కూడా పదోన్నతి కల్పించినట్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన న్యాయమూర్తులకు నూతన స్టేషన్లను కేటాయించవలసి ఉన్నది.

## చర్లగూడెం ప్రాజెక్టులో కోల్పోయిన అటవీభూములను పర్యవేక్షించిన అటవీశాఖ అధికారి



*మర్రిగూడ, 26 సెప్టెంబర్, ప్రభాతవార్త:*

శివన్నగూడెం(చర్లగూడెం) ప్రాజెక్టు నిర్మాణంలోభాగంగా కోల్పోయిన ఫారెస్టు భూములను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అదనపు చీఫ్ కన్సర్వేటర్ ప్రవీణ శుక్రవారం సందర్శించారు. అటవీశాఖ భూముల విస్తీర్ణాన్ని పర్యవేక్షించి, వివరాలు సేకరించారు. ప్రాజెక్టులో భాగంగా అటవీభూముల వివరాలను సేకరించేందుకు సంబంధిత అధికారులనుండి పూర్తివిషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఐఎఫ్ఎస్, ఎఫ్‌సిఏ వంశి, మర్రిగూడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి. అఖిల్‌గౌడ్, డిప్యూటిరేంజ్ ఆఫీసర్ వి. లావణ్య, ఎం. రాములు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉదయ్, బయోలాజికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు జరుపుకున్న అంగన్వాడీ టీచర్లు

రాజపేట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



రాజపేట మండలంలోని అంగన్వాడీ టీచర్లందరూ శుక్రవారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. సి.డి.పి. ఓ రేఖల స్వరాజ్యం అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి టీచర్లందరికీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగు "పోషణ్ మహా "కార్యక్రమాలపై తగిన సూచనలను ఇచ్చారు. డాష్ బోర్డులో ఫోటోలను అప్లోడ్ చేయడంపై ఆన్లైన్ వర్క్ పై వారికి అవగాహన కల్పించారు సిడిపిఓ వెంట సూపర్వైజర్ రమణ, ఉమా టీచర్స్ అందరికి ఆన్లైన్ ఆఫ్ లైన్ రిపోర్ట్స్ పై అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశానంతరం అంగన్వాడీ టీచర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంబరంగా బతుకమ్మ ఆటలు ఆడారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తాము చాలా పని ఒత్తిడికి లోనైతున్నామని ఈ బతుకమ్మ సంబరాలు మాకు కొంత ఊరట కలిగించి ఉత్సాహాన్ని ఇచ్చాయని చెప్పారు ఈ సందర్భంగా టీచర్లు వారం రోజులపాటు అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించిన మంత్రి సీతక్క కి ధన్యవాదాలు తెలిపారు ఈ బతుకమ్మ సంబరాల్లో అంగన్వాడీ టీచర్లు తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి గా కనకదుర్గ అమ్మవారు

హుజూర్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఉత్సవాలల్లో బాగంగా శుక్రవారం అన్నపూర్ణ దేవి గా అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు .ఆలయ ఛైర్మన్ బత్తిని వెంకన్న ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ లు ప్రారంభించారు . కార్యక్రమంలో వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ యరగాని గురవయ్య, ఆలయ ఈవో లక్ష్మణరావు, యరగాని బిక్షం, యరగాని నరసింహారావు, యరగాని సైదులు, యరగాని మట్టపల్లి, మాజీ సర్పంచ్ షేక్ సలీమా, గువ్వల వీరయ్య, యరగాని కిరణ్ ,గువ్వల ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీదేవిగా అమ్మవారి అలంకరణ

తుర్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అమ్మవారు 5వ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూర్ణాలు, క్షీరన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు మాజీ సర్పంచ్ సొక్కుల లతా మోహన్ రెడ్డి, నైవేద్య దాత కుంభం స్రవంతి ప్రవీణ్ రెడ్డి, 11 పట్టు చీరల దాతలు భోగ చంద్రకళ శంకర్, విగ్రహ దాత నానాల బ్రహ్మేంద్ర ఆచార్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని మాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని, బాల నరసింహ భవాని, బన్నీ భవాని, సాయి భవాని ,శశి కుమార్ భవాని, శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి మాత వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం..పండుగలకు వస్తాం

రాజపేట ఎస్సై అనిల్ కుమార్.

రాజాపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



వయోవృద్ధుల సమస్యలపై వెంటనే స్పందిస్తామని పండుగలకు కలుస్తామని రాజపేట ఎస్సై అనిల్ కుమార్ సీనియర్ సిటిజెన్లతో అన్నారు. రాజపేటలో గురువారం రాత్రి పలువురు వయోవృద్ధులను రాజపేట పోలీసు బృందంతో కలిసి మాట్లాడారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేశారు. వృద్ధుల కోసం గోల్డెన్ కేర్ కార్యక్రమం చేపడుతున్నట్లు, వృదుల పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతయుతంగా ఉండాలని, తల్లిదండ్రులకు సేవ చేయాలి లేకపోతే కొడుకుల శిక్షార్హులని అన్నారు. గోల్డెన్ కేర్ అనే కార్యక్రమాన్ని రాజపేటలో ఎస్సై అనిల్ కుమార్ లాంచింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల బాగోగులు చూస్తాం, అండగా ఉంటాం మోరల్ సపోర్ట్ తో పాటు నేరాల బారిన పడకుండా అవగాహన చేస్తామన్నారు. త్వరలో వృద్ధుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సెర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు కి బహుమతులు అందజేశారు. ఏఎస్ఐ మైసయ్య ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే కుట్రలు అడ్డుకుంటాం

హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :

లంబాడీ గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొల గించే కుట్రలను ఎన్ని పోరాటాలు చేసైనా అడ్డు కుంటామని హైకోర్టు న్యాయవాది భూక్య కృష్ణ నాయక్ అన్నారు.హుజూర్‌నగర్ లోని టౌన్ హాల్ లో ఎల్ హెచ్ పి ఎస్, టీజీఎస్ టి ఎల్ హెచ్ పి ఎస్ లంబా డి విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో సమావేశం శుక్ర వారం నిర్వహించారు జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది భూక్య కృష్ణ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జనాభాలో 37 లక్షల మంది లంబాడీ లు ఓట్లు కలిగి ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చిన లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ నుండి ప్రాతినిధ్యం వహిస్తు న్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లంబాడీల సంక్షేమా న్ని కాంక్షిస్తూ నలభై వేల ఓట్లు కలిగిన లంబాడీలకు ఎమ్మెల్సీ పది ఇచ్చి మంత్రి ని చేయాలని కోరారు. ని యోజకవర్గ లంబాడీలకు కార్పొరేషన్, నామినేటెడ్ కార్పొరేషన్ తో పాటు చైర్మ న్ పదవులు ఇవ్వాలని కోరారు.గుర్రంపోడు భూ పరిరక్షణ సమితి చైర్మన్ న్యాయ వాది ఇస్లావత్ బాలాజీ నాయక్ మాట్లా డుతూ మఠంపల్లి మండ లం లోని లంబాడీలు సేద్యం చేసుకుంటున్న భూములకు తక్షణమే వారికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార



ప్రతినిధి వెంకట్రాం నాయక్ టీజేఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ లు మాట్లాడుతూ బంజారా లను లంబాడీలను ఎస్టీ జాబితాలో తొలగించాలని సుప్రీంకోర్టులో వేసిన పిటీష న్ ను ఉపసంహరించుకో వాలని కోరారు.ఈ విషయం లో తెలంగాణ లోని అన్ని రాజకీయ పార్టీలు లంబాడలకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు.త్వరలో లంబాడి ఆత్మగౌరవ సభ కార్యక్రమం ప్రకటిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మా లోతు నాగు నాయక్ నాయ కులు సుమన్ నాయక్, బాలకృష్ణ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకు లు సైదా నాయక్ నరసింహ నాయక్ సామాజిక ఉద్యమ నాయకులు వీసం రాము లు సమ్మిరెడ్డి వెంకట్రెడ్డి ఎల్ ఎస్ ఎఫ్ నాయకులు రవి నాయక్ మనీషా లకుపతి నరసింహ నాయక్ నిరుద్యో గ లంబాడి యువత పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

తుర్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కుమారుడు శేఖర్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి,బీఆర్ఎస్ సెక్రటరీజనరల్ పరమేష్ యాదవ్,గిద్దె కరుణాకర్,నాంసాని సత్యనారాయణ, జాలిగాం కృష్ణ, తలారి శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్, హరి నాయక్, చంద్రమోళి, ఎండి రహమత్, మహేష్ ,మాన్సింగ్ నాయక్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుర్కపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



తుర్కపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవా ర్తతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని రజక సంఘం గ్రామ అధ్యక్షుడు జూపల్లి నాగేష్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని దాత నమిలే శ్రీలత నర్సింహులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బినారము కనకయ్య, కోశాధికారి జూపల్లి తిరుపతి, రజక సంఘం సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి సామూహిక లక్ష కుంకుమార్చన

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం ప్రాతఃకాల పూజ అర్చనలు పారాయణాలు శ్రీదేవీ మూల మంత్ర జపం మధ్యాహ్నాం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగినాయి సాయంకాలం 6 నుండి 8:30 వరకు లక్ష కుంకుమార్చన కార్యక్రమం,నవావరణ పూజ చతుషష్టి ఉపచార పూజ సహస్రనామార్చనలు మంత్రపుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగాయి ఈ కార్యక్రమంలో అర్చకులు పురోహితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు..

## మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో శుక్రవారం



దసరా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పచ్చునూర్ యాదవ నగర్ లో ప్రతిష్టాపించిన దుర్గామాత మండపంలో లయన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత మహాలక్ష్మి మ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు సంతోష్ శర్మ పూజలు నిర్వహించారు. అమ్మవారి మాలదరణ ధరించిన స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు కందిరాజిరెడ్డి,పుసాలా రవి, గోపు రాంరెడ్డి, రిసీవర్ధన్,నిలవేణి రాములు, మేకల సంపత్, కాంగ్రెస్ నేత కనకం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కొండపలకల లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొండపలకల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరని నిప్పు కనిక తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడా రు. పెత్తందారు అణిచివేతను వ్యతిరేకిస్తూ పోరాటం చేపట్టిన మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మాజీ అధ్యక్షులు శాతరాజు సంపత్, శాతరాజు మొండయ్య, గట్టు శ్రీధర్, శాతరాజు శ్రీనివాస్, నల్గొండ రాములు, సాదినేని సుధాకర్, వాసాల భానుచందర్, కొలిపాక రాయమల్లు, ఇజ్జగిరి రాజా వీరు, దాసరి శ్రీనివాస్, దానివేని కొమురయ్య, గట్టు లక్ష్మయ్య, మీరాల మొం దయ్య , గట్టు రమేష్, దూలం కనకయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో గోదాం నిర్మాణానికి కృషి చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ సింగిల్విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం రోజున నిర్వహించడం జరిగింది. తమ, పాలకవర్గం పదవీ కాలం, కాలపరిమితి పెంచిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ప్రభుత్వానికి సభలో ధన్యవాదములు తెలిపారు. అనంతరం మహా జన సభలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నర్సయ్య అర్థ వార్షిక నివేదికను సభకు వివరించారు. దానికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10 కోట్ల 18 లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్, 3 కోట్ల 35 లక్షల 49 వేల




రూపాయల దీర్ఘకాలిక, కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని వారు ఆర్థిక అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి కూడా పాటుపడాలని కోరారు. గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8 కొనుగోలు కేంద్రాలైన గ్రామాలలో మొత్తం 1 లక్ష 33 వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. చిగురుమామిడి, ఇందుర్తి, రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందించడం జరిగింది. చనిపోయిన సభ్యుల పేర్లను తొలగించుటకు తీర్మాణం చేశారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యత్వం కూడా తీసుకోవాలన్నారు. స్థానిక నిల్వలు చేసుకోవటానికి గోదాం కొరత కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు కరివేద మహేందర్ రెడ్డి, తాళ్ళపెల్లి తిరుపతి, కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, పేరాల లక్షీ మ్మ, బండి లక్షి మ్మ, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య, సంఘ సిబ్బంది శ్రీనివాస్, కుమారస్వామి, లింగయ్య, పవన్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన షేక్ యాకూబ్ నాగారం

సెప్టెంబర్ 26 ప్రభాత వార్త.

నాగారం మండలానికి నూతన ఎస్సైగా షేక్ యాకుబ్ శుక్రవారం



బాధ్యతలు స్వీకరించారు ఈయన గతంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీసులో క్రైమ్ బ్యూరో అధికారిగా పనిచేశారు ఇక్కడ పనిచేసిన ఎస్సై అయిలయ్య బదిలీపై ఎస్పీ ఆఫీసుకు అటాచ్ అయినారు అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షేక్ యాకుబ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు

# దుర్గా దేవి కి భక్తుల ప్రత్యేక పూజలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవికి శుక్రవారం నవరాత్రులలో భాగంగా దీక్ష భక్తుడు వేణు గోపి ఆధ్వర్యంలో భక్తులు మోటం వెంకటేష్, రాయిశెట్టి కుమార్, దాసారపు రాధాకృష్ణ, దాసారపు రాజేందర్ లతో భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లలిత అవతారం నిర్వహించారు.



# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

నూతనకల్.సెప్టెంబర్ 26.. ప్రభాతవార్త..



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రీత రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఒకచోట చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లిఖిత్ సిహెచ్ఓ చరణ్ నాయక్ సూపర్వైజర్ చిన్ని వైద్య సిబ్బంది ఆశాలు కార్యకర్తలు తదితరులున్నారు.

# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితచాకలి ఐలమ్మ.డి.ఇ.సత్యారావు.

సూర్యాపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితచాకలి ఐలమ్మ అని ఆమె స్ఫూర్తి ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నది అనిమున్సిపల్, డి.ఇ.సత్యారావు అన్నారు.ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగానివాళులు,అర్పించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అర్వో.కళ్యాణి, సీనియర్, అస్సిటెంట్లు,జాన్పటినాగయ్య,సంగు.మాధవి,జె ఏ ఓ సంగీతమాధురి ,టిఓరాజు రెడ్డి,యండిగౌసుద్దీన్ ,ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ , మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న..

నూతనకల్.. సెప్టెంబర్ 26 ప్రభాతవార్త..



మండల పరిధిలోని యడవెల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ దుర్గామాత మండపం వద్ద మర్రు ప్రసాదరావు, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ ల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాతలు ప్రసాదరావు, కృష్ణ ప్రశాంత్ బొడ్డు సైదులు సురేష్ లు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

మోతె, సెప్టెంబర్ 26ప్రభాత వార్త.

.ఈ నెల 30న మోతె మండల కేంద్రంలో జరగనున్న లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం లంబాడీల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లంబాడీలపై జరుగుతున్న కుట్రలు, అసత్య ప్రచారాలను ఎదుర్కోవడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. సభలో ప్రతి లంబాడి స్వచ్ఛందంగా పాల్గొని తమ ఆత్మగౌరవాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మణికంఠ నాయక్, సురేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సంతోష్ నాయక్, సురేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి, సెప్టెంబర్ 26. ప్రభాతవా

తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర సిఈవో !! డిప్యూటీ సీఈవో ల సంఘం అధ్యక్షుడు బచ్చు రాఘవేంద్ర రావు తండ్రి తిరుమల రావు, ఐ న్యూస్



మీడియా రిపోర్టర్ అండెం సైదులు తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి వారి ఇళ్లకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, నాగారం మండల అధ్యక్షుడు, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, గోపగాని రమేష్ గౌడ్, శ్రీనివాస్,కడారి దాసు, తడకమల్ల రవికుమార్, వీరోజి, గోపగాని వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 26(ప్రభాత వార్త )

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి



వేడుకలను జాజిరెడ్డిగూడెం గ్రామస్తులు, రజక సంఘము ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కొన్నారు ఈ సందర్భంగా రజక సంఘ జిల్లా నాయకులు తాడూరి యాదగిరి గూడెం చౌరస్తాలో గల విగ్రహానికి పూల మాలలు వేసి మాట్లాడుతూ నేటి యువత ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా తీసుకొని సమకాలిన సమస్యల పై వ్యవస్థ మీద ప్రభుత్వంతో కొట్లాడాలని అన్నారు.వెనుకబడిన అణగారిన వర్గాల, పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేవరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి మురళి, భద్రయ్య, అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

నూతనకల్..సెప్టెంబర్ 26.. ప్రభాతవార్త...

సీలింగ్ భూములపై మండలంలో చేస్తున్న ఎంజాయ్ మెంట్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూర్యాపేట ఆర్డిఓ ఆర్ వేణు మాధవరావు కోరారు. శుక్రవారం సీలింగ్ భూముల ఎంజాయ్ మెంట్ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయంలో జి పి ఓ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.జి పి ఓ లు తమ రెవిన్యూ క్లస్టర్ పరిధిలో ఉంటూ వివిధ రకాల సర్టిఫికెట్లను రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి అట్టి నివేదికను కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు జి పి ఓ లు తదితరులు ఉన్నారు.



## మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

మోతె ..సెప్టెంబర్ 26 ప్రభాతవార్త..

మండలం లో నామవరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను కీసర తెలంగాణ రాంరెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు కీసర



సంతోష్ రెడ్డి సహకారంతో మరమ్మతులు చేపట్టి శుక్రవారం పున ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యం తోనే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు గుండ్ల లక్ష్మారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ చెవుగోని శ్రీను, మాజీ సర్పంచ్ వెంకన్నతో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినం చేసుకోవాలి

నూతనకల్..అక్టోబర్ 26... సెప్టెంబర్ ప్రభాతవార్త...

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కోరారు. శుక్రవారం



మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఎదకు రాని పశువులతో పాటు గర్భకోశ వ్యాధి కలిగిన పశువులకు పశు వైద్యులు చికిత్సను అందించి పశువులకు వచ్చే వివిధ వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కార్యదర్శి సురేష్ డైరెక్టర్లు శ్రీను నాయక్ కారింగుల ఏకసాయిలు నజీర్ పశు వైద్యులు డాక్టర్ రవి కుమార్ డాక్టర్ నాగేంద్రబాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దరిపెల్లి వీరన్న యూత్ అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్ అనంతుల శ్రీను ఇరువు కిరణ్ కనకటి పళ్ళ వెంకన్న గునుగుంటి వెంకన్న కనకటి నగేష్ దరిపెల్లి వెంకన్న రైతులు తదితరులు ఉన్నారు

## ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవార్చుకోవాలి :మాజి ఎ మ్మెల్యే కిషోర్

నాగారం సెప్టెంబర్ 26 ప్రభాత వార్త.

ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలి అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు శుక్రవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామం లో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తలూరు యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో పాటు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు దానివలన మానసికంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డే పరశురాములు మల్యాల అశోకు ఈరేటి అంజి తీగుళ్ల ప్రశాంత్ బండ గొర్ల ఎల్లయ్య కూరము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబురాలు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్26(ప్రభాత వార్త)

అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఆట పాటలతో ఆడి



బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకలలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతకమ్మ ఉయ్యాలో అంటూ హుషారుగా పాటలు పాడు తూ సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైద్యాధికారి భూక్యా నగేష్ నాయక్ సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, డాక్టర్ ఉదయ్,నర్సింగ్ ఆఫీసర్లు సునీత, కళమ్మ, మాధవి , చొక్కయ్య అనూష, సరస్వతీ,శకుంతల, నాగరాణి, ఊర్మిళ, శ్వేత, నీరజ,శైలజ ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..వేడుకలు అని డాక్టర్ భూక్యా నగేష్ నాయక్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఆట పాటలతో ఆడి బతుకమ్మ జరిగింది.

## గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం..

### స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె, సెప్టెంబర్ 26 ప్రభాత వార్త..

గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని



అన్నారిగూడెం నుండి కరక్కాయల గూడెం వరకు రూ.2 కోట్లు 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఆమె భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పి .పుల్లారావు , కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం

మోతె.. సెప్టెంబర్ 26 ప్రభాతవార్త..

మోతె మండలంలోని కరక్కాయలగూడెం, రావికుంట తండా, అప్పన్నగూడెం, గోల్ తండా, రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామాల్లో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎంపీడీవో ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి,మాజీ జడ్పీటిసి పి . పుల్లారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , పంచాయతీరాజ్ డీఈ హర్ష, ఏఈ రంగారావు, పంచాయతీ కార్యదర్శులు రాము, నగేష్, సంపత్ , మురళి ,సంపత్ ,మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, కొండూరి సత్యం,కటికంశ్రీను,కటికం బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

